ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 04, జనవరి 2024 16 పేజీలు



16వ పేజీలో...

# ఆద్యంతం రామ మయం

-కన్నుల పండువగా రాపత్తు సేవ

-సేవలో తరించిన ప్రముఖులు



రూ.7500 కోట్ల పేమెంట్లు

7 ఎకరాలకు సాగునీరు లేదు

ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రవర్తించాలి

టన్నెల్‌తో నిమిత్తం లేకుండా సాగర్‌కి లింకు

సీతారామాలిఫ్ట్ సమీక్షలో మంత్రి తుమ్మల అసంతృప్తి

2 లో..

## పాలేరుకి గోదావరి నీరు..

# పరుగులు పెట్టాలి

అశ్వారావుపేట/సత్తుపల్లి:ప్రభాతవార్త

ప్రతిష్ఠాత్మక సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల.నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం గండుగులపల్లి పంప్‌హౌజ్ వద్ద ఇరిగేషన్ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షలో అమాత్యులు ఆసక్తికర కామెంట్లు చేశారు. ఇప్పటిదాకా దీనికోసం ఎంత ఖర్చయిందని ప్రశ్నించగా, పక్కనే ఉన్న ఛీఫ్ఇంజనీర్ ఎ.శ్రీనివాసరెడ్డి జోక్యం చేసుకుని రూ.7500 కోట్లని లెక్క చెప్పారు. మరి ఇన్నికోట్లు పెట్టినప్పుడు కనీసం 7 ఎకరాలకైనా సాగునీరిచ్చామా అనేది ప్రధానమని, ప్రజలు గమనిస్తున్నారు వాళ్ళకి కనీసం నమ్మకం కలిగించేలా పురోగతి ఉండాలని తుమ్మల హితవు పలుకుతూ..,తన అసంతృప్తిని వ్యక్తపరిచారు.

కమలాపురం టన్నెల్ పనులు కాస్త ఆలస్యమైనా ..,ఏన్కూరు లింకు వైపు తక్షణ గోదారి నీరు పారేలా చూడాలని తుమ్మల ఆదేశించారు. 8వ ప్యాకేజి నుంచి పాలేరు కనెక్టివిటీ కోసం పాత ఎలయిన్‌మెంట్‌ని వాడుకోవాలని సూచించారు. ఇందుకు ఆటంకంగా ఉన్న "జూలూరుపాడు ఇబ్బందుల్ని" తుమ్మల పరిష్కరించారు. టన్నెల్-పంప్‌హౌజ్‌లతో జాప్యం తప్పదుకాబట్టి అత్యవసరంగా పాలేరు వైపుకి..,ఇప్పటికే ఉన్న కాలువల వ్యవస్థ ద్వారా గోదారినీళ్ళను పరుగులు పెట్టించాలని



## ఖమ్మం సీపీగా...

# సునీల్‌దత్

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం సీపీగా సునీల్‌దత్‌ను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం హైదరాబాద్ ఈస్ట్‌జోన్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న సునీల్‌దత్ ఖమ్మంకు బదిలీ అయ్యారు. ఇటీవల వరకూ ఖమ్మం సీపీగా పనిచేసిన విష్ణు ఎస్.వారియర్ కేంద్ర సర్వీసులకు వెళ్ళగా ఆయన స్థానంలో సునీల్‌దత్ నియమితులయ్యారు.

2 లో..

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా

# రోహిత్‌రాజు

ప్రస్తుత ఎస్పీ వినీత్ మాదాపూర్, సైబరాబాద్ డీసీపీగా బదిలీ



కొత్తగూడెం క్రైం, జనవరి 3 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీగా బిరుదురాజు రోహిత్ రాజును నియమిస్తూ చీఫ్ సెక్రటరీ టూ గవర్నమెంట్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సౌత్, ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా విధులు



16వ పేజీలో...

## దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం

- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు... సంక్షేమం విస్తరణ
- ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సీఎండీ



2వ పేజీలో...

## ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజం కావాలి

సిపిఐ (మావోయిస్టు) రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

మావోయిస్టు అనుబంధ ప్రజా సంఘాలపై నిషేధం ఎత్తివేయాలి

ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయండి.. ప్రశ్నించండి

## రామయ్య సేవలో ఏఎస్పీ పరితోష్ పంకజ్



16వ పేజీలో...

# పాలేరుకి గోదారి నీరు పరుగులు పెట్టాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

తుమ్మల నాగేశ్వరరావు ఇంజనీర్లకు సూచించారు. ఇందుకు అవసరమైన భూసేకరణ తదితర అదనపు ఖర్చులకు, పాలనా మంజూరీలకు తాము వేగంగా స్పందిస్తామని చెప్పారు. అధికారులు అవసరమైన అంచనాలతో హైద్రాబాద్ వస్తే ఉన్నతస్థాయిలో సంప్రదింపులు నెరపి, రోజుల వ్యవధిలోనే మంజూరీలు ఇప్పిస్తానని మంత్రి ఇరిగేషన్‌ని ఉత్సాహపరుస్తూ ఈ ఛానల్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. టన్నెల్‌తో నిమిత్తం లేకుండా సాగర్ కాలువలవైపుకి పనులు వేగవంతం చేసినప్పుడు తక్కువ ఖర్చుతో లక్షా రెండు లక్షల ఎకరాల ఆయకట్టుకి సాగునీటిని అందిస్తే ప్రజల మన్నన పొందుతామన్నారు. అటవీ అనుమతుల విషయంలో కూడా వేగంగా స్పందించాలని, గండుగులపల్లి పంప్‌హౌస్ సెక్టార్ కన్నా పాలేరుకి ప్రధానమని కూడా మంత్రి తుమ్మల ఇరిగేషన్‌కి హితబోధ చేశారు.

**తాను మంజూరీ ఇచ్చినప్పుడు రూ.13 వేల కోట్లు :**

సీతారామాలిఫ్ట్ మంజూరీ సందర్భంగా తాను ఇచ్చిన గ్రాంటు రూ.13 వేల కోట్లు కాగా., ఇప్పటికే ఇందులో చాలా భాగం ఖర్చయిపోవడంతో మంత్రి పరోక్షంగా నొచ్చుకున్నారు. ఇక్కడే అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఏళ్ళుగడిచే కొద్దీ అంచనా వ్యయాలు విపరీతంగా పెరుగుతున్నాయి. మధ్యలో వచ్చిన కోవిడ్ సంక్షోభంతో ఈ సమస్య మరింత క్షీణించినట్లు దేశవ్యాప్తంగా అనేక నివేదికలను మనం చూస్తున్నాం. గరిష్ఠంగా 30శాతం అదనంగా సిమెంట్-స్టీల్-తదితర ఖర్చులన్నీ పెరిగినట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితుల్లో ఎప్పుడో ఐదేళ్ళ క్రితం నాటి సీతారామా ఎస్టిమేషన్లతో ఈరోజున పనులు చేయడమంటే సాధ్యపడదనే అభిప్రాయాలు న్నాయి. మంజూరయిన రూ.13వేల కోట్లలో ఖర్చయిన రూ.7500 తీసేస్తే ఇక మిగిలింది రూ.5500 కోట్లు మాత్రమే. మరి ఈడబ్బుతోనే మొత్తం కథ నడుస్తుందా ఐతే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై ఉన్నతస్థాయిలో సమీక్ష జరిపి, అంచనాలను పెంచే అవకాశాలున్నట్లు హైద్రాబాద్ స్థాయి వర్గాల సమాచారం. కాగా ఇక్కడ మరో మీమాంశ అంతర్లీనంగా గోచరిస్తున్నది. ముల్కలపల్లి మండల పొలిమేరలనుంచి అన్నపురెడ్డిపల్లి మండలం రామచంద్రాపురం, అబ్బుగూడెం, కోయగట్టుగూడెం, మద్దుకూరగట్టుల మీదుగా సీతారామా ఛానల్ ఎలాంటి విఘ్నాలు లేకుండా తరలిపోయినప్పుడు, గండుగులపల్లి పంప్‌హౌస్ ద్వారా దమ్మపేట-అశ్వారావుపేట మండలలాకు రావాల్సిన సాగునీటి ప్రయోజనాల విషయంలో ఇరిగేషన్ జాప్యం చేస్తుందా అనే అనుమానాలు సహజంగా కలుగుతున్నాయి. కాకపోతే తుమ్మల ఈ విషయంలో శ్రద్ధపెడతారనే నమ్మకం కూడా ఉన్నది. ఇదిలా ఉంటే సత్తుపల్లి-అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో ఇప్పటికీ భూసేకరణ సమస్య అపరిష్కృతంగా ఉన్నది. అవార్డు డిక్లేర్‌చేసి రెవెన్యూ రికార్డుల్లో విస్తీర్ణాన్ని తొలగించారు. వాళ్ళకి పరిహారం ఇవ్వలేదు. ఇక్కడే ఇరిగేషన్ వారికి ఒక న్యాయసంకటం పొంచి ఉన్నది. అవార్డు ప్రకటించిన తరువాత మూడేళ్ళలోపు పరిహారం చెల్లించకుంటే "జాతీయ భూసేకరణ చట్టం-2013" ప్రకారం అది రద్దవుతుంది. ఈ వైపుగా బాధితులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అదే జరిగితే మొదటికే మోసం వస్తుంది జాగ్రత్త సుమా. ఈ సమీక్షలో ఖమ్మం-భద్రాద్రి జిల్లాల కలెక్టర్లు గౌతమ్, ప్రియాంక అల, ఇరిగేషన్ ఎస్‌సిలు ఎస్.శ్రీనివాసరెడ్డి (కొత్తగూడెం), కె.వెంకటేశ్వరరావు (సీతమ్మసాగర్-భద్రాచలం సర్కిల్), ఇఇ సురేష్‌కుమార్, డిఈఈలు చంద్రశేఖర్, కృష్ణ, ఎఈ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజం కావాలి

**ఖమ్మం, ప్రభాతవార్త**

ప్రజలు కోరుకున్న ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణానికి ప్రజలు ఉద్యమించాలని, తెలంగాణ ప్రాంతంలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పి, ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజం ఏర్పాటు చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వేత పత్రం అంటూ ప్రకటించింది. బిఆర్ఎస్ పార్టీ స్వేద పత్రం అంటూ 10 ఏళ్ల తెలంగాణను బ్రష్టుపట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసిందని, అన్నపు రాసులు ఒకచోట.. ఆకలిదప్పులు మరోకచోట.. తెలంగాణలో కేంద్రీకృతమై ఉన్నాయని, జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. తెలంగాణ వనరులను కుల్లగొట్టిన గత పాలకులు దొరతనాన్ని పునర్మించి కూలీల, పేద రైతుల, మధ్యతరగతి, ఉద్యోగ, కార్మిక వర్గాలను కకవికలం చేసారని, ఆర్థిక అభివృద్ధి అంటూ అంకెలగారడి చూపిన పాలకులు తాము తెలంగాణ ఉద్యమ ప్రాంతంలో మళ్లీ భూస్వామ్య, పెత్తందారి గడీల నిర్మాణానికి పునాదులు వేసారని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట దోపిడి, మిషన్ భగీరథ పైపుల ద్వారా అవినీతి, మెడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో కొట్లాది రూపాయల దుర్వినియోగం ఇలా అన్ని రంగాలలో ప్రజలను వంచించారని జగన్ తన లేఖలో ఆరోపించారు. ప్రభుత్వాలు ఇచ్చే స్వేత పత్రాలు అవినీతి ధనాన్ని గురించి వివరించే అవకాశం లేదు. స్వేద పత్రాలు వస్తవాలను ఎప్పుడు వెల్లడించవు..



అందువల్ల రాష్ట్ర ప్రజలకు వాస్తవాలను తెలియపర్చండి అంటూ మావోయిస్టు నేత జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. కేసిఆర్‌కు అన్ని ఆస్తులు ఎక్కడివి..? హరీష్‌రావు ఏ క్రమంతో వేలకొట్ల ఆసామి అయ్యాడు.. ? కేటిఆర్, కవిత, సంతోష్‌రావుల ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలు ఏంటి అంటూ జగన్ తన లేఖలో వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేఘా కృష్ణారెడ్డి మీదుగా కేసిఆర్ కుటుంబం పొందిన పర్సంటేజీల, వివరాలు ఏంటి అంటూ జగన్ తన లేఖలో ప్రశ్నించారు. రాష్ట్ర నూతన సెక్రటరియేట్, కలక్టరేట్లు, స్మృతిచిహ్నం, అంబేద్కర్ విగ్రహం, వరంగల్ ఆసుపత్రిల ద్వారా చేతులు మారి కేసిఆర్ కుటుంబానికి చేరిన మొత్తం ఎన్ని లక్షల కోట్లు అంటూ జగన్ తన లేఖలో ప్రశ్నించారు. ప్రజాకంటక, నయిం ముఠా ఎన్‌కౌంటర్ అనంతరం అప్పటి తెలంగాణ ప్రభుత్వం జప్తు చేసిన 4-5వేల కోట్ల నగదు మొత్తం ఎవరికి చేరింది...? ఇవన్ని స్వేత పత్రాల పరిధికి రావా..? అంటూ మావోయిస్టు నేత జగన్ తన లేఖలో సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రజాధనాన్ని తిన్న కేసిఆర్ కుటుంబాన్ని ఏ ప్రజాకోర్టులో పాలకులు రేపు శిక్షించగలరు..? కేటిఆర్ జన్వాడ ఫాంహౌస్, కేసిఆర్ ఎర్రబెల్లి ఫాంహౌస్, కవిత మూడు కోట్ల రూపాయల చేతి గడియారం, సంతోష్‌రావు గ్రీడ్ స్కీం బండారం, 11వందల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన వరంగల్ ఆసుపత్రి మూడున్నర వేల కోట్ల వ్యయం పెరిగిన నోరు మెదపని బానిస నాయకులను ఏ ప్రజల్లో నిలదీయాలి..? స్వేత పత్రాలు బయటపెట్టిన పాలకులు కేసిఆర్ అక్రమ ఆస్తుల మీద స్వేత పత్రం విడుదల చేసే ధైర్యం చేయగలరా..? అంటూ మావోయిస్టు నేత జగన్ కా ంగ్రెస్ ప్రభుత్వాన్ని తన లేఖలో సూటిగా ప్రశ్నించింది. ఎన్నెన్ని వేల కొట్ల రూపాయలు, ఎంతంత అవినీతికి పాల్పడి రాష్ట్ర ప్రజలకు అందనంత ఎత్తుఎదిగి కన్నుమిన్ను కానని అహంకారంతో ప్రజల ఆస్తులను కుల్లగొట్టిన కేసిఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి శిక్షించండి అంటూ మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 10ఏళ్లలో జరిగిన అవినీతి అక్రమాలపై తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విచారణకు డిమాండ్ చేయాలని, కేసిఆర్ కుటుంబంపై అవినీతిని వెలికితీయడానికి విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజాస్వామ్యపాలనను అమలు చేస్తామని ఇప్పటికి పలుమార్లు ప్రకటించారు. ఆచారణలో ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలి, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేవిధంగా ప్రజలందరూ డిమాండ్ చేయాలని ప్రస్తుతం జరుగుతున్న "ప్రజాపాలన" కార్యక్రమాలలో ప్రజలు నిలదీయాలని జగన్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజాన్ని ప్రజలు ఏర్పరచుకోవాలని, తెలంగాణ ప్రాంతంలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నిలకొల్పుకోవాలని జగన్ తన లేఖలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో సిపిఐ (మావోయిస్టు) అనుబంధ ప్రజాసంఘాలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు.

## ఖమ్మం సీపీగా సునీల్‌దత్

**(మొదటి పేజీ తరువాయి..)**

భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా ఎస్పీగా పనిచేసిన కాలంలో సునీల్‌దత్ ముక్కుసూటి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తనయుడు రాఘవ కేసు విషయంలో కఠినంగా వ్యవహరించినందుకు గాను రాజకీయ ఒత్తిడిల నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం ఆయనను ఆకస్మికంగా బదిలీ చేసినట్లు ప్రచారం జరిగింది. నిజాయితీతో పాటు ప్రజలకు పోలీ సులను చేరువ చేయడంతో ప్రశం సనీయ పాత్ర సునీల్‌దత్‌ది. ప్రభుత్వ ఆసుపత్రిలో తన భార్య నిషితాశర్మను ప్రసూనానికి తీసుకెళ్ళడం ద్వారా అందరి మన్ననలు అందుకున్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా రోహిత్‌రాజు

**(మొదటి పేజీ తరువాయి..)**



నిర్వహిస్తున్న ఆయనను బదిలీపై జిల్లా ఎస్పీగా నియమించారు. అయితే జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వినీత్ సైబరాబాద్ మాదాపూర్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా నియమిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దు

**-అదనపు ఎస్ఐ ఈ నాగ బిక్షం**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

మండలంలోని సారపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన కార్యక్రమం జరుగుతున్న క్రమంలో బందోబస్తు నిమిత్తం బూర్గంపహాడ్ అదనపు ఎస్ఐ నాగబిక్షం పాల్గొన్నారు. ప్రజలు వెరు ఆందోళన చెందవద్దని బుధవారం నుంచి 6వ తారీఖు వరకు అందరి దరఖాస్తులు అధికారులు స్వీకరిస్తారని, కావున ప్రజలు తమకు కేటాయించిన కౌంటర్స్‌లలో తోపులాట చెయ్యకుండా తమ దరఖాస్తులు సమర్పించవచ్చు అని తెలియజేశారు.

## సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందజేస్తాం

**మునగాల, జనవరి 3 ప్రభాతవార్త**



మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపిపి యలక బిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆమెమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా అభయహస్తం పేరుతో గా ్యరెంటీలకు అర్హులైన ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరి స్తున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం ప్రజల ను ండి ధరఖాస్తులను స్వీక రించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపిడివో విజయ లక్ష్మి, గ్రామ సర్పంచ్, ఆర్ఐ రాధ, పంచాయితీ కార్యదర్శి, కౌంటర్ ఇంచార్జి, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో 8544 ధరఖాస్తులు

**నడిగూడెం, జనవరి 3 ప్రభాతవార్త**

మండలంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో 8544 ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడివో సయ్యద్ ఇమామ్ తెలిపారు. 15 గ్రామ పంచాయితీలలో నేటితో గ్రామసభలు ముగిసినట్లు పేర్కొన్నారు. వచ్చిన ధరఖాస్తులన్నీ ఆన్‌లైన్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో గ్రామసభలు విజయవంతంగా పూర్తిగావించినట్లు పేర్కొన్నారు. 85 శాతం మేరకు ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

### పురోహితులచే ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి, జనవరి 03, ప్రభాతవార్త: సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ, సహకార గిడ్డంగుల చేనేత శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే డా. రాఘమయి భర్త డా. దయానంద్ జన్మదినం సందర్భంగా క్యాంపు కార్యాలయాన్ని





అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులచే పురోహితులు ప్రత్యేక పూజలు చేయించారు. నేటి నుండి ఈ కార్యాలయం అధికారికంగా సేవలందించనున్నారు. అధికారికంగా ఆమె మంత్రి తుమ్మల సమక్షంలో ఎమ్మెల్యే రాఘమయి ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, గంగారం బెటాలియన్ కమాండెంట్ వెంకట రాములు, పంచాయతీ రాజ్ సూపరిండెంట్ ఇంజనీర్, చంద్ర మౌళి, ఆర్ అండ్ బి శాఖ ఇఇ హేమలత, సత్తుపల్లి పట్టణ, రూరల్ సీఐలు జె. మోహన్‌బాబు, హనోక్ , ఇరిగేషన్ శాఖ ఇఇ శ్రీనివాసరెడ్డి పలు శాఖలకు చెందిన అధికారులు ఎమ్మెల్యే డా. రాఘమయిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవానికి ముందు డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. పాస్టర్లు ఈ సందర్భంగా



ప్రత్యేక ప్రార్దనలు చేసి ఆశీర్వదించారు.

................

# సత్తుపల్లిలో కథం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

### పట్టణంలో భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీ

సత్తుపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:



సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. రాఘమయి భర్త దయానంద్ జన్మదిన వేడుకల సందర్భంగా ద్వారకాపూర్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించిన అనంతరం క్యాంపు కార్యాలయం నుండి పట్టణ శివారున ఉన్న మాధురి పంక్షన్‌హాల్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఓపెన్ టాప్ జీపు పై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణిలు, ఓపెన్‌టాప్ వాహనంపై ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి ప్రజలకు మంత్రి తుమ్మల మరియు ఎమ్మెల్యే రాఘమయిలు అభివాదం చేశారు. ర్యాలీలోని అగ్ర భాగాన కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్, కొత్తగూడెం సింగేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల



అప్పారావు, సెంట్రల్ ఐఎన్‌టియుసి కౌన్సిల్ రావి నాగేశ్వరరావు,మాజీ ఎంపిపీలు చాల్లారి వెంకటేశ్వరావు, జాస్తి అప్పారావు, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, రేజర్ల , కిష్టారం సర్పంచ్‌లు జక్కుల ప్రభాకర్, చెట్టుమాల రేణుకా ఈశ్వర్, బత్తుల భరత్, దొడ్డా శ్రీనివాసరావు, గోలి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్ తదితరులు జై కాంగ్రెస్ .... జై జై కాంగ్రెస్ ... జై తుమ్మల .. జైజై తుమ్మల .. జై మట్టా అంటూ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తల్లాడ, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## తల్లాడలో మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు



తల్లాడ, జనవరి 3, ప్రభాతవార్త: నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి కేక్ కట్ చేసి మట్టాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జట్పీటిసి మూకర ప్రసాద్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, మొక్కా బసవయ్య, అనుమోలు కృష్ణ అప్పారావు, వేమిశెట్టి నాగన్న, బొడ్డు రామ్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను సన్మానించిన కోటిరెడ్డి



తల్లాడ, జనవరి 3, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అన్నెం కోటారెడ్డి శాలువాతో సత్కరించారు. సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమంలో కోటారెడ్డి, సొసైటి డైరెక్టర్ పోతురాజు కోటయ్య, ఉప్పెర్ల రామారావు తదితరులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ఎలాంటి అనుమానాలు వద్దు...

### - ఆధార్‌కార్డులో ఉన్నట్లు దరఖాస్తు చేసుకోండి...

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్

తల్లాడ, జనవరి 3, ప్రభాతవార్త





ఒక వేళ అధికారులు పంపిణీ చేసిన ప్రజాపాలన దరఖాస్తులు చిరిగిపోతే 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ స్పష్టం చేశారు. బుధవారం తల్లాడలో ప్రజాపాలన గ్రామసభను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతూ తల్లాడ మేజర్ పంచాయితీలో సిబ్బంది 3 వేల దరఖాస్తుల వరకు పంపిణీ చేయగా నేటి వరకు 2300 దరఖాస్తులు అధికారులకు అందాయన్నారు. ఆధార్ కార్డులో అడ్రస్ వేరే జిల్లాలో, మండలంలో ఉన్నా ప్రస్తుతం నివాసం ఉండే గ్రామాల్లోనే దరఖాస్తులు చేసుకోవచ్చని, పరిశీలన నాటికి మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేందుకు ఆరు గ్యారంటీల గ్రామ సభలకు ప్రజల నుండి దరఖాస్తులు విరివిగా వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ ఈఓ వై. సువర్ణ ఉమ, ఉపాధి హామి ఈసీ నజీర్ కౌంటర్ల వద్దకు వెళ్ళి దరఖాస్తుల నమోదు ప్రక్రియను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఓతో మండలంలో గ్రామ సభల పరిస్థితి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ ఆంజనేయులు, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏపిఓ కోటయ్య, పొట్టేటి జనార్దన్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి పాల్గొనగా తహశీల్దార్ వి. రవికుమార్ కుర్నవల్లిలో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ తిరుపతిరావు, గిర్దావర్లు భాస్కర్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## రామారావుకు నివాళులు





తల్లాడ, జనవరి 3, ప్రభాతవార్త

మండల పరిధిలోని అంజనాపురం మాజీ సర్పంచ్ గురిజాల రామారావు మరణించి ఏడాది కావస్తున్నా ప్రజల్లో ఆయన జ్ఞాపకాలు మరువలేకపోతున్నామని సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకరరావు అన్నారు. బుధవారం గురిజాల రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ రామారావు ప్రజా జీవితంలో ప్రజలతో మమేకమై పనిచేశారని, విధి వక్రీకరించి ఏడాది పూర్తి కావస్తున్నా ప్రజల్లో ఆదరణ తగ్గలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులి కృష్ణయ్య, గురిజాల వెంకటయ్య, రామారావు, అనుమోలు నాగేశ్వరరావు, ఇంజం వెంకటేశ్వర్లు, బండారుపల్లి రాము, కేతినేని చలపతి, రాంబాబు, కొమ్మినేని శ్రీను, సాయిన్ని నాగేశ్వరరావు, గురిజాల సుబ్బారావు, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగు వితరణ

తల్లాడ, జనవరి 3, ప్రభాతవార్త



తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నా రా య ణ ఆధ్వర్యంలో అంగర్ రిలీఫ్ ట్రస్ట్ కోఆర్డినేటర్ కెవి. ప్రసాద్ స్పాన్సర్ చేసిన గొడుగును బుధవారం ఖమ్మం రోడ్‌లో గల ఈలప్రోలు శ్రీను కూల్ డ్రింక్స్, టీ స్టాల్ నందు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరి కర్నాటి లక్ష్మారెడ్డి, డిస్ట్రిక్ట్ జిఎల్‌టి కోఆర్డినేటర్ దారా శ్రీనివాసరావు, డిసి పూలబాల వెంకటేశ్వర్లు, సెక్రటరి నంబూరు కనకదుర్గా ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# క్షయ నిర్ధారణ పరీక్ష యంత్రాల తరలింపును ఆపాలి

**-గత ప్రభుత్వ నిర్ణయాల అమలుపై సమీక్షించాలి**

**-టీ.బి హాస్పటల్ ముందు సిపిఎం ధర్నా**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఉన్న క్షయ నిర్ధారణ పరీక్షా యంత్రాలను గత ప్రభుత్వం నిర్ణయం మేరకు కొత్తగూడెం మెడికల్ కళాశాలకు తరలించడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో టీబీ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించి అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ శ్రీనివాసరావుకి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నరసారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ.. నాలుగు రాష్ట్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న భద్రాచలం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో గిరిజన పేద ప్రజలకు టీబీ వైద్యం



అందుబాటులోకి తేవడం కోసం నాటి ఎమ్మెల్యే కుంజా బుజ్జి కృషి ఫలితంగా టీ.బీ హాస్పిటల్ను భద్రాచలంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఫలితంగా వేలాదిమంది క్షయ రోగులు పరీక్షలు నిర్వహించుకోవడం, తగు వైద్యం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నేడు టీబీ హాస్పిటల్లోని పరీక్షా యంత్రాలను జిల్లా మెడికల్ హాస్పిటల్కు తరలించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని అన్నారు. ఈ అంశంపై గెలిచిన ఎమ్మెల్యే స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర పేద ప్రజలు పెద్ద సంఖ్యలో క్షయ వ్యాధికి గురవుతున్నారని, వారికి అందుబాటులో ఉన్న ఈ వైద్య పరికరాలను, తరలించడం తక్షనమే నిలిపివేయాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయాన్ని ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సమీక్షించి భద్రాచలం కేంద్రంగానే టీబీ వైద్య పరీక్షలను యంత్రాలను ఉంచాలని, ఈ ప్రాంత ప్రజలకు టీబీ వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై.వెంకటరామారావు, పారేల్లి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతామహాలక్ష్మి, ఎన్.నాగరాజు, ఎంవీఎస్ నారాయణ, మాజీ ఎంపీటీసీ చేగుండి శ్రీనివాస్, శాఖ కార్యదర్శులు డి.రామకృష్ణ, బి.ధర్మారావు, కాకా రమణ, కొరసా రవి పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బుధవారం చెన్నైకు చెందిన చలసాని కృష్ణచైతన్య తమ తల్లిదండ్రులైన రామలింగేశ్వరరావు, భవాని పేర్ల మీద రూ.1.4లక్షలు విరాళాన్ని సమర్పించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి ఏ.శ్రావణ్కుమార్కు అందజేశారు. ఈ సందర్భంగా అంతరాలయంలో దాత పేరుపై గోత్రనామార్చన చేసి దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్కుమార్, దేవస్థాన అధికారి రామిరెడ్డిలు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదం, కళ్యాణ అక్షింతలు వితరణ గావించారు.

## సక్రమంగా విధులు నిర్వహించిన వారికి ఈవో ప్రశంస

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో డిశంబర్ 23, 2023వ తేదీన జరిగిన ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి అప్పగించిన విధులు సక్రమంగా నిర్వహించిన వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ ప్రశంసాపత్రాలు కానిస్టేబుల్స్ గుంజ శ్రీను, వీరేంద్రనాథ్, రాజేష్, రవీందర్, రామకృష్ణలకు వరించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వీరిని అభినందించారు.

## ప్రజా పాలన గ్రామసభలో ధరఖాస్తుల వెల్లువ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలు దుమ్ముగూడెం మండలంలో బుధవారం 5వ రోజుకు చేరుకున్నాయి. 5వ రోజు గ్రామ సభలు నారాయణరావుపేట, ప్రగళ్లపల్లి, ఆర్లగూడెం, నర్సాపురం, నడికుడి గ్రామపంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ గ్రామసభలో ప్రజలను నుండి 2117 ధరఖాస్తులను అధికారులు స్వీకరించారు. దుమ్ముగూడెం మండలంలోని అధికారులు ఆరు గ్రూపులుగా ఏర్పడి గ్రామసభల్లో పాల్గొని ధరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రామసభల్లో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్రావు, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఏవో నవీన్కుమార్, ఏఈలు రామ్, రాజు సుహాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్లకు జరిమానా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని సీతారాంపురం గ్రామసమీపంలో గోదావరి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను జేసీబీను గత కొన్ని రోజుల క్రితం దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకుని తహసిల్దార్కు అప్పగించారు. కాగా తహసిల్దార్ చంద్రశేఖర్రావు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లకు జేసీబీలకు కలిపి రూ.80వేల జరిమానా విధించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తహసిల్దార్ హెచ్చరించారు.

## ధాన్యంతో వెళ్తున్న డీసీయం వ్యాన్ బోల్తా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని బొర్రవేముల, గంగోలు గ్రామాల మధ్య ధాన్యం లోడ్తో వెళ్తున్న డీసీయం వ్యాన్ బుధవారం బోల్తా పడింది. అధిక లోడ్తో లక్ష్మీనగరం నుండి భద్రాచలం వైపు వెళ్తుండగా వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో వాహనంపై ఉన్న ధాన్యం బస్తాలు కింద పడ్డాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

## అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు నిర్మించాలి

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలంలో సొంత భవనాలు లేక అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో ఏర్పాటు చేసి విధులు నిర్వహిస్తున్నారని, లక్ష్మీకాలనీలో, సికత్తి గూడెంలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలు సొంత భవనాలు లేక అద్దెభవనాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని బుధవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అంగన్వాడీ భవనాలను నిర్మించే స్థలాలను సరండ్మించి ఏవైతే భవనాలు నిర్మించాల్సిన స్థలాలను పరిశీలించి ప్రభుత్వం నిధులు విడుదల చేసి త్వరితగతిన పక్కా భవనాలు నిర్మించి అంగన్వాడీ కేంద్రాలు నడపాలని, ఏజెన్సీలో పౌష్టికాహారం ఆదివాసీ పిల్లలకు సక్రమంగా అందే విధంగా మౌలిక సదుపాయాలు ప్రభుత్వం సమకూర్చాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ యొక్క సందర్భన కార్యక్రమంలో ఇర్పా రాంబాబు పాల్గొన్నారు.

## కొత్త పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

భద్రాచలం, ప్రభాతవార్త:



భద్రాచలం నియోజకవర్గ పరిధిలో గల భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నూతన భవనానికి భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాలతో భద్రాచలం పట్టణ నూతన భవనాన్ని దాదాపు 25 కోట్ల కేంద్ర నిధులతో నిర్మిస్తున్నామని, దాదాపు ఏడాది కాలంలోపే ఈ భవనం నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐలు మధుప్రసాద్, పీవీఎన్ రావు, విజయలక్ష్మి, పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డీఈ రాందాస్, గుత్తేదారు మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయుసీ క్యాలెండర్ ఆవిష్కరణ

సారపాక, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పిఎస్పిడి భద్రాచలం పేపర్ బోర్డు కర్మాగారంలో ఐఎన్టీయుసి నూతన క్యాలెండర్ 2024ను యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం 2024లో కూడా కార్మిక సోదరులందరూ భద్రత పాటిస్తూ కంపెనీ ముందుకు సాగాలని, మరి ఈ సంవత్సరం మన ఈ కంపెనీ అభివృద్ధి చెంది 8వ ప్లాంట్ ఇక్కడే మన భద్రాచలంలో త్వరగా ప్రారంభించే విధంగా యూనిట్ హెడ్ మహంతి కార్పొరేట్ స్థాయిలో చర్చించాలని కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ హెడ్ గోనే ధారగా, ఐఎన్టియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొను రామారావు, యారం పిచ్చిరెడ్డి, ఏఐటీయుసీ నాయకులు సాజిద్, తెలంగాణ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ వెంకటేశ్వర్లరావు, కార్మిక నాయకులు ఎంఆర్ఎస్బీ రెడ్డి, వినోద్, షేక్ అబ్దుల్ సలీం, సాయి, ఎంపీపీ రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# చుక్కలు చూపిస్తున్న సన్నబియ్యం

**-అమాంతం పెరిగిన ధరలు -నెలరోజుల్లో రూ.800 నుంచి వెయ్యికి పెరుగుదల**

**-ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు-ధరలను అదుపు చేయాలని ప్రభుత్వానికి వేడుకోలు**

*బోనకల్, జనవరి 03, ప్రభాతవార్త*



బియ్యం ధరలు పేద, మధ్యతరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. రెండు,మూడు నెలల క్రితం వరకు మాములుగానే ఉన్న ధరలు అమాంతం పెరగడంతో ఇబ్బంది పడుతున్నారు. దొడ్డు బియ్యం తినలేక, సన్నబియ్యం కొనలేక ఒకపూట పస్తులుండే పరిస్థితి దాపురిచింది. గతంలో క్వింటాలు సన్న బియ్యానికి రూ. 4వేల రూ4500 వరకు ఉండగా ప్రస్తుతం రూ.6వేల నుంచి రూ.7వేల వరకు సామాన్యులు కొనలేక పోతున్నారు.

బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. గతనెల రోజులతో పోలిస్తే ప్రస్తుతం బియ్యం ధరలు అమాంతం పెరిగి సామాన్యులు తినలేని దుస్థితి వచ్చింది. క్వింటాలుకు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు పెరగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతేడాదిలో పోలిస్తే పాత, కొత్త బియ్యానికి రెక్కలు వచ్చాయి. పెరిగిన బియ్యం ధరలతో రైతులు పండించిన ధాన్యానికి ధరలు విపరీతంగా పెరిగాయి. దేశంలో ఆహార గింజల కొరతతో పాటు యాసంగిలో వరికోతల ముందు తుఫాన్ ప్రభావంతో రైతుల ధాన్యం తడిసి పోయింది. దీనికి తోడు ఇతర రాష్ట్రాల్లో ధాన్యానికి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు ఎక్కువయ్యాయి. దీంతో బియ్యం ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. ఈ సీజన్‌లో గ్రేడ్ ఏ రకానికి రూ.2203, కామన్ గ్రేడ్ రకానికి రూ.2,183 ప్రభుత్వం మద్దతు ధర ఇస్తున్నది.

ఇక ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలు ధాన్యానికి రూ.3100 నుంచి రూ.3200 వరకు కొనుగోలు చేస్తున్నారు. కొంతమంది వడ్ల వ్యాపారులు పొలాల వద్దకే వచ్చి డబ్బులు ఇచ్చి మరి కొనుగోలు చేసి తీసుకెళ్లుతున్నారు. మూడు నెలల క్రితం వరకు నార్మల్‌గా ఉన్న బియ్యం ధరలు ఒక్కసారిగా పెరగడంతో పేద ప్రజలకు ఎంతో ఇబ్బందిగా మారింది. ఏకంగా క్వింటాలుకు రూ.800 నుంచి వెయ్యి వరకు పెరగడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. విజయ మసూరి కొత్త బియ్యానికి క్వింటాలుకు రూ.4500 నుంచి 4800 వరకు, పాత బియ్యానికి రూ.5800 నుంచి రూ.6200, ఆర్ఎన్ఆర్ బియ్యానికి కొత్త వాటికి రూ.5200 నుంచి 5500 వరకు ఉండగా పాత బియ్యానికి రూ.6500 నుంచి రూ.6,800 వరకు పెరిగింది. జై శ్రీరామ్ కొత్త బియ్యానికి రూ.6000 నుంచి రూ. 6200 వరకు, పాత బియ్యానికి రూ.7500 నుంచి 7800 వరకు ప్రస్తుతం ధరలు ఉన్నాయి. దీంతో సన్నబియ్యం కొనాలంటే జనం జంకుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బియ్యం ధరలను అదుపు చేసి సామాన్యులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.




## సమస్యల పరిష్కారమే అజెండా : బిపి నాయక్





*బోనకల్, జనవరి 03, ప్రభాతవార్త*

స్థానిక ఉన్నత పాఠశాల సమస్యలను తెలుసుకుని గ్రామ సర్పంచ్ భూక్యా సైదా, కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ చేయూతను అందించారు. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్యను తెలుసుకుని రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల మెనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ గుగులోత్ నాగేశ్వరరావు సూచనల మేరకు విద్యా వాలంటీర్ ఉపాధ్యాయురాలిని బిపి నాయక్ పాఠశాలకు నియమించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాఠశాల మరుగుదొడ్ల సమస్య గురించి వివరించగా సమస్య పరిష్కారానికి సర్పంచ్ సైదా నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రముఖ అధ్యాపకులు వై.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భాగం సేవా ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

*బోనకల్, జనవరి 03, ప్రభాతవార్త*




భాగం సేవ ఫౌండేషన్ వారి 2024 క్యాలెండర్‌ను స్థానిక ఎస్ఐ సాయికుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వ ా ట ్లా డ ు త ూ గోవిందాపురం(ఎ) గ్రామానికి చెందిన భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవలు ఆచరణతో పాటు అభినందనీయమన్నారు. ఈ సేవలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా కొన్ని గ్రామ పంచాయతీలో సేవలదంచారు. ఆర్థికంగా వెనుకబడిన యువతకు చదువులో, క్రీడల్లో భాగం సేవా ఫౌండేషన్ చేయూతనందిస్తూ సేవలన విస్తృతం చేస్తుంది. పలువురుకి ఆదర్శంగా నిలుస్తున్న ఫౌండేషన్ సేవల పట్ల మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ, భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, కావూరి వెంకటరావు, బొబ్బిళ్ల కిశోర్ పాల్గొన్నారు.

## సింగరేణిలో శిక్షణలో ఉన్న ఇద్దరు యువకులకు ప్రమాదం

*సత్తుపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు సమీపంలోని సింగరేణి గెస్ట్‌హౌస్ వద్ద శిక్షణలో ఉన్న ఇద్దరు ఒకేషనల్ (ఎంవిటిసి) ట్రైనింగ్ విద్యార్థులకు అధికారులు ఏ విధమైన రక్షణ చర్యలు తీసుకోక పోవడంతో ఇద్దరికి తీవ్ర గాయలు అయిన సంఘటన బుధవారం జరిగింది. ఓపెన్‌కాస్టు మైన్‌లో పని చేయడానికి ముందుగా ఈ యువకులను ఏ విధమైనటువంటి ప్రమాదాలు జరగకుండా గని లోపల గానీ, గని బయట కాని పని చేయడానికి 20, 25 రోజుల పాటు అధికారులు శిక్షణ ఇస్తుంటారు. సి ంగరేణి గెస్ట్‌హౌస్‌లో ఈ కాంట్రాక్టు విధానంపై తీసుకున్న కొమ్మేపల్లికి చెందిన బీమాల మారయ్య అనే డ్రైవర్, సత్తుపల్లికి చెందిన వెంకట్రావు అనే ఇద్దరు వ్యక్తులు బుధవారం మధ్యాహ్నం శిక్షణ కేంద్రం వద్ద షెడ్‌పై ఉన్న రేకులు ఎక్కి చెట్ల కొమ్మలు నరుకుతుండగా, రేకులు విరిగడంతో ఒకరి మీద ఒకరు పడటంతో భీమాల మారయ్యకు రెండు కాళ్లు విరగగా, మరో వ్యక్తి వెంకట్రావుకు నడుంకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని గుట్టు చప్పుడు కాకుండా స్థానిక ప్రైవేటు హస్పిటల్‌కు తీసుకెళ్లి అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం సింగరేణి ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిసింది. శిక్షణా తరగతులకు వచ్చినటువంటి ఈ యువకులు అ ధికారులు పర్యవేక్షణ లేకుండా డిఎల్ఆర్ పనులు చేపించడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలిసింది. బాధ్యత రాహిత్యంగా అధికారులు శిక్షణకు వచ్చిటనటువంటి యువకులతో లేబర్ పనులు చే యించడం పట్ల ఐఎన్‌టియుసి సంఘం నాయకులు తీవ్ర ఆక్షేపణ తెలి యజేస్తూ గురువారం బాదితులకు జరిగిన నష్టంపై సింగరేణిలో యాజమాన్యను నిలదీయనున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.

## జాతీయ పురస్కారానికి ఎంపికైన సిద్ధాంతపు

*అశ్వారావుపేట టౌన్, జనవరి 3 ప్రభాతవార్త:*



అశ్వారావుపేటకు చెందిన సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు పడాల రామారావు జాతీయ స్మారక పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభాకరాచార్యులకు బుధవారం అరసం నుండి ఆహ్వానం అందింది. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, కేంద్ర సాహిత్య అకాడమి రాజమహేంద్రవరంలో జనవరి 6వ తేదీన నిర్వహించే పడాల రామారావు జయంతోత్సవంలో ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ప్రభాకరాచార్యులు చేస్తున్న సాహిత్య సేవను గుర్తించి ఆయనను ఎంపిక చేసినట్లు అరసం ప్రకటించింది. తనను ఈ పురస్కారానికిఎంపిక చేయడం పట్ల అరసం జ్యూరీ కమిటికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## జూపల్లికి శుభాకాంక్షలు తెలిపిన యూత్ నాయకులు



*అశ్వారావుపేట అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్‌కు మండలంలోని గుర్రాలచెరువు గ్రామానికి చెందిన యూత్ నాయకులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జూపల్లి పుట్టిన రోజు సందర్భంగా ఆయనను కలుసుకున్న యూత్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో ఆయన కేక్ కట్ చేసి పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలా సత్తిబాబు, కలపాల శ్రీను, సంకుల రాజు, లాలయ్య, మహేష్, మల్లయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో అయోధ్య రాముని అక్షి తలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 3 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో అయోధ్య రామ పూజిత అక్షింతలను పంపిణీ చేయడం జరిగింది. బుధవారం గ్రామంలో రామ భక్తులు అక్షింతలతో ఊరేగింపు నిర్వహించి హిందు బంధువులకు అక్షింతలు, స్వామివారి చిత్రం, రామ మందిర నిర్మాణానికి సంబంధించి ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామ వీధుల్లో జై శ్రీరామ్ నినాదాలతో ఈ అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## 5వ తరగతి గురుకుల ప్రవేశానికి ఆహ్వానం

*అశ్వారావుపేట రూరల్, జనవరి 3 ప్రభాతవార్త:*

2024-25 విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు జనరల్ గురుకులాల ఆధ్వరనంలో నడపబడుచున్న బాలుర, బాలికల గురుకుల పాఠశాల్లో 5వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ ఈనెల 6వ తేదీ కాగా దరఖాస్తు చేసుకోవడానికి ఆన్‌లైన్‌లో రూ.100లు చెల్లించాలని ప్రవేశ పరీక్ష 11.02.2024 ఉంటుందని కావున అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.




# టెట్ అర్హత ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

**ఇన్ సర్వీస్ ఫోరం**

**నాయకులు సోలం అశోక్**

*పినపాక, జనవరి 03, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఉపాధ్యాయ పదోన్నతులలో టెట్ క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో పదోన్నతులు చేపట్టాలని ఇన్ సర్వీస్ ఫోరం నాయకులు సోలం అశోక్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో ఆయన బుధవారం మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు సుమారు 91,000 మంది టెట్ పరీక్ష రాసి క్వాలిఫై కావడం తప్పని సరి కావడంతో కోర్టు సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. టెట్ పదోన్నతి



విషయంలోనే కాకుండా 23 ఆగస్టు 2010 తర్వాత పదోన్నతులు తీసుకున్న స్కూల్ అసిస్టెంట్ల తత్సమానమైన క్యాడర్, గెజిటెడ్ హెచ్‌ఎం గ్రేడ్ 2 కేడర్ వారు ఇందులో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఎవరైతే ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం కింద ప్రత్యేక పదోన్నతి పోస్టు స్కేల్, ఇక్రిమెంటు తీసుకున్న వారిపై ఎన్నో అంతర్గత సర్వీస్ నిబంధనలపై దీని ప్రభావం పడనుందన్నారు. గతంలోనే వీరికి 2015, 2019 సంవత్సరాల్లో టెట్ నిర్వహించడానికి ఎన్సిటిఈ అనుమతించి నప్పటికి విద్యాశాఖ అధికారులు సమాచారం అందించలేదన్నారు. టెట్ నిర్వహించడానికి మళ్లీ ఎన్‌సిటిఇ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. టెట్ నిర్వహించడం కాలయాపనతో కూడిన సమస్య, కోర్టు కేసుల చుట్టూ తిరగాల్సి వస్తుందని, కాబట్టి టెట్ క్వాలిఫై అయిన వారికి ప్రమోషన్లలో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుగులోత్ రాంబాబు పాల్గొన్నారు.

## పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: కొత్వాల

*పాల్వంచ, జనవరి 3 - ప్రభాతవార్త:*



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం, సూరారం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసేభల్లో కొత్వాల పాల్గొని లబ్దిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ధరఖాస్తులు పెట్టుకునే విధానాన్ని అధికారులు ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... పేదలను ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంకణబద్దుల య్యారన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీల అమలుకై ప్రజల వదనదకే ప్రజాపాలన పేరుతో సభలు నిర్వహిస్తుందని, అర్హులైన ప్రజలు సమస్యలపై ధరఖాస్తు ఇవ్వాలని, అనంతరం అధికారులు విచారణ జరిపి అర్హులను నిర్ణయిస్తారని కొత్వాల అన్నారు. సీడీపీవో కనకదుర్గ, పీఆర్ ఏఈ అనీల్‌కుమార్, ఏఈవో అనురిక, ఏడబ్ల్యూటీ రాజమణి ఊర్మిళ, సర్పంచ్ జీవన్‌రెడినడ, కాంగ్రెస్ నాయకులు పిట్టల రామారావు, సోమా వెంకటరెడ్డి, కందుకూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో శాశ్వత మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

*జూలూరుపాడు, జనవరి 3 - ప్రభాతవార్త:*



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు వెంకటరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. జూలూరుపాడులో ఉన్నఉప మార్కెట్‌ను శాశ్వత మార్కెట్‌గా ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, నాయక్ , వెంకన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:*



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో 28వ వార్డులోని రామాటాకీస్ ఏరియాలో చదువులతల్లి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్దులు, దివ్యాంగులకు ఉచిత పోషక ఆహార భోజనం పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుమలాపురం సత్యనారాయణ, రవి, రామారావు, ప్రశాంతి, మల్లీశ్వరి, లహరి, నిరంజన్‌లు పాల్గొన్నారు.

## ఎలకలగూడెం ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించిన డీఎస్పీ

*అశ్వాపురం,జనవరి03,ప్రభాతవార్త.*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను అమలు పరచేందుకు బుధవారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామ పంచాయతీలైన గొందిగూడెం ఎలకలగూడెం మనుబోతులపాడులో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు సందర్శించారు. మారుమూల ప్రాంతాలలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రజాపాలన కార్యక్రమాలు సజావుగా సాగేందుకు పోలీసులు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఎలకలగూడెం సర్పంచ్ కలేటి నర్సింహారావు అశ్వాపురం సీఐ రవీందర్ ఎంపీడీఓ వరప్రసాద్ పాల్గొన్నారు.

## అశ్వాపురం డిసిసిబి బ్రాంచ్‌ను సందర్శించిన కూరాకుల

*అశ్వాపురం,జనవరి03,ప్రభాతవార్త.*



అశ్వాపురం డిసిసిబి బ్రాంచ్‌ను బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సీఈఓ రెహమాన్ సందర్శించారు. బ్యాంకు లావాదేవీలను టర్నోవర్ గురించి మేనేజర్ బాలరాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూరాకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి ఉపాధ్యక్షులు కమటం నరేష్ అసిస్టెంట్ మేనేజర్ సునిల్ సూపర్‌వైజర్ జ్ఞానేందర్ క్యాషియర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## తొర్రం చిన్నారావు మృతదేహానికి నివాళులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని రాయగట్టు గ్రామానికి చెందిన తుర్రం చిన్నారావు (46) అనే వ్యక్తి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, నోముల రామిరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుడు చిన్నారావు కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

*చర్ల ప్రభాతవార్త:*



నేటితరం తొలి తరం మహిళా ఉద్యమకారిణి అయిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక బిఎస్ రామయ్య భవన్‌లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్ అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన మాట్లాడుతూ.. నిమ్మనజాతీయులను అత్యంత హీనంగా ధనికవర్గాలు చూస్తున్న రోజుల్లో జ్యోతిరావు పూలే సంఘ సంస్కర్తగా ఉద్భవించి తనతోపటు తన భార్య అయిన సావిత్రిబాయి పూలేను సంఘ సేవ చేయడానికి ప్రేరేపించడం జరిగిందన్నారు. ఆ రోజుల్లో మహిళలకు విద్య వద్దు అనే దురాచారం ఉండగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు జ్యోతిరావు పూలే విద్యాభ్యాసం నిర్వహించారని, ఆమె విద్య నేర్చుకుని తొలి మహిళా ఉపాధ్యాయులుగా నేడు కీర్తించబడుతున్నారని మచ్చ అన్నారు. మహిళల పట్ల వివక్షత చూపుతూ సతీసాగమనం బాల్య వివాహాలు వంటి దురాచారాలు ఉన్న రోజుల్లో సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి తనదైన శైలిలో ఎనలేని కృషి సావిత్రిబాయి పూలే చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, బందెల చంటి, తాటి నాగమణి, దొడ్డి హరినాగవర్మ, శ్యామల వెంకట్, సిపిఎం నాయకులు బి.శ్రీను, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభల్లో వెల్లువెత్తిన ధరఖాస్తులు

*భద్రాచలం, ప్రభాతవార్త :*

రాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలు భద్రాచలం పట్టణంలో బుధవారం 5వ రోజుకు చేరుకున్నాయి. 5వ రోజు వరకు 13 వార్డులకు గాను 8143 ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని భద్రాచలం ప్రత్యేక అదికారి నాగలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సీ.హెచ్.శ్రీనివాసరావు,డిప్యూటీ తహసిల్దార్ మహిదర్‌లు కొర్రాజులగుట్ట ఏరియా, జంగాల కాలనీ, ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కాలనీ ప్రజల ధరఖాస్తులు స్వీకరించగా, తహసిల్దార్ కార్యాలయంలో అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్‌కుమార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నరసింహారావులు శిల్పినగర్, సూపర్‌బజార్‌సెంటర్, యూ.బీ.రోడ్డు, ఇందిరానగర్, నెహ్రూ మార్కెట్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ వెనుక బ్యాంకు రోడ్డు, జీసీసీ రోడ్డులోని ప్రజల ధరఖాస్తులను స్వీకరించినట్లు తెలియజేశారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ ఖాళీ స్థలంలో ఇరిగేషన్ ఏఈ డీ.వెంకటేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బిక్కులాల్‌లు అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీ, అశోక్ నగర్ కాలనీలోని ప్రజల ధరఖాస్తులు స్వీకరించినట్లు వివరించారు.

# మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు, బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి

*జూలూరుపాడు, జనవరి 3 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య మండల సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల్‌మీరా అన్నారు. బుధవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిసి వినతి పత్రం అందించారు. మండలంలో 40 వేల మంది జనాభా ఉన్నారని, పబ్లిక్ టాయిలెట్స్ బస్ షెల్టర్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గతంలో స్థానిక ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులకు తెలియజేసిన సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పగడాల అఖిల్, శశి, వంశీ, సాయికుమార్, చింటూ, అఖిల్ ఎస్‌కే చాంద్‌పాషా, పవన్, కొండా వీరయ్య, పాల్గొన్నారు.




## గడువు మీరినా ధరఖాస్తులు స్వీకరిస్తాం: స్పెషల్ ఆఫీసర్

*చండ్రుగొండ, జనవరి 3 - ప్రభాతవార్త:*



ప్రజాపాలన ధరఖాస్తులు గడువు మీరినా కానీ వాటిని స్వీకరిస్తామని మండల ప్రత్యేక అధికారి సంజీవరావు అన్నారు. బుధవారం మండలంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలను పరిశీలించి ధరఖాస్తుదారులతో మాట్లాడారు. అనంతరం ఆయన అయ్యన్నపాలెం గ్రామసభ వద్ద విలేఖరులతో మాట్లాడారు. మండలం నుంచి ఇప్పటి వరకు 6500 ధరఖాస్తులు వచ్చాన్నారు. ప్రజలకు ధరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదన్నారు. 6వ తేదీ అనంతరం ధరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తామన్నారు. ఆ సేమయంలో ధరఖాస్తుల్లో లోపాలు ఉన్న ధరఖాస్తు దారునికి ఫోన్ చేసి లోపాలు సరిచేస్తామని అన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో రేవతి, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

*జూలూరుపాడు, జనవరి 3 - ప్రభాతవార్త:*



సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పుకై పోరాడుదామని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్‌పాషా అన్నారు. బుధవారం సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఆమె జయంతి వేడుకలను నిర్వహించారు. స్త్రీ జాతి విముక్తి కల్పించిన మహాసంకల్పి సావిత్రిబాయి పూలే అని, ఆమె ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి పవన్, అభిలాష్, వంశీ, నవన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన రంగాకిరణ్

*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:*



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి జిల్లా కార్యాలయ ప్రారంభోత్స వానికి రావాలని ఆహ్వానం పలికారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి పట్టు వస్త్రాన్ని ఆయనకు అందజేశారు. జిల్లా కార్యకర్తలందరికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో అన్ని హంగులతో సకల సౌకర్యాలతో ఆహ్లాదకర వాతావరణంలో ప్రకాశం స్టేడియం మెయిన్ గేట్ ఎదురుగా జిల్లా కోర్టు పక్కన బీజేపీ జిల్లా కార్యాలయం ఏర్పాటు చేశామని, మీ చేతుల మీదుగా ప్రారంభించాలని కోరారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**

**- సైబర్‌క్రైం కొత్తగూడెం డీఎస్పీ కృష్ణయ్య**

*కొత్తగూడెం క్రైం, జనవరి 3 - ప్రభాతవార్త:*




సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణయ్య అన్నారు. బుధవారం మండలంలోని రుద్రంపూర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నిర్వహించిన సైబర్ జాగ్రోక్త దివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైం మానవ అక్రమ రవాణాల అంశాలపై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్‌కు, ఈమెయిల్‌కు వచ్చే మెసేజ్‌లకు ఏదైనా సోషల్ మీడియాకు సమాచారినకైనా స్పందించకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సదస్సులో సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జితేందర్, ఏహెచ్‌టీయూ ఇంచార్జి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్లు చంద్రమోహన్, శోభన్‌బాబు, రవీందర్‌రెడ్డి, రమేష్, సూపరింటెండెంట్ కే.శ్రీనివాస్, హెచ్‌సీ నాగయ్య, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐలూ ఆధ్వర్యంలో పాకెట్ క్యాలెండర్లు ఆవిష్కరణ

*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:*




జిల్లా కోర్టు ఆవరణలో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలూ ముద్రించిన పాకెట్ క్యాలెండర్లను న్యాయవాదులు ఆవిష్కరించి పంపిణీ చేశారు. బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, సీనియర్ న్యాయవాదులు సురేష్‌బాబు, వెంకటరత్నం, కటకం పుల్లయ్య, ఉదయభాస్కర్, పురుషోత్తంరావు, బాబూరావు, జీవీకే మనోహర్, జలసూత్రం శివరాంప్రసాద్, అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, ఐలు జిల్లా నాయకులు కిలారు పురుషోత్తంరావు, గడదేసి కాంతయ్య, అరకాల రవికుమార్, పిట్టల రామారావు, దేవదాస్, అంబటి రమేష్, నరసింహాచారీ, తెల్లబోయిన రమేష్, రవి, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## గ్రామసభలను సందర్శించిన జెడ్పీ సీఈవో

*పాల్వంచ, జనవరి 3 - ప్రభాతవార్త:*

అభయహస్తం గ్యారెంటీలకు ధరఖాస్తు చేసిన ప్రతీ లబ్దిదారుడికి రశీదు ఇవ్వాలని జెడ్పీ సీఈవో విద్యాలత సూచించారు. పాల్వంచ మండలంలోని నాగారం, జగన్నాథపురం గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని తగు సూచనలు చేశారు. లబ్దిదారులు ధరఖాస్తు చేసిన ప్రతీ ధరఖాస్తు రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పారావు, ఏపీవో పోరండ్ల రంగా, ఏఈలు నీలావతి, దేవదాస్, ఆర్ఐ అచ్చు, పంచాయతీ సర్పంచ్‌లు బానోత్ రాజా, అనీత పాల్గొన్నారు.




## ప్రజలు ప్రజాపాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

**- జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు**

*చుంచుపల్లి, జనవరి 3 - ప్రభాతవార్త:*



ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మండలంలోని ప్రశాంత్‌నగర్ కాలనీ పంచాయతీలో జరుగుతున్న గ్రామసభను ఆయన సందర్శించి ధరఖాస్తులు స్వీకరించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ ఏపీ కృష్ణారావు, ఎంపీటీసీ రుక్మిణి, ఎంపీడీవో మంద మంగమ్మ, ఏఈ పీఆర్ నాగేందర్, రెవెన్యూ ఆర్ఐ మంగ్య, ఏఈవో మమత, ఏపీఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలను సందర్శించిన మండల ప్రత్యేకాధికారి

*చుంచుపల్లి, జనవరి 3 - ప్రభాతవార్త:*



మండలంలోని రామాంజనేయ కాలనీ పంచాయతీలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను మండల ప్రత్యేక అధికారి సులోచన సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్ని కౌంటర్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతీ కౌంటర్ వద్దకు వెళ్లి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కృష్ణ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్ సరిత, ఎంపీటీసీ ముక్తి సరస్వతి, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు, ఐకేపీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేళతాళాలతో వైభవంగా అయోధ్య అక్షింతల పంపిణీ

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 3 – ప్రభాతవార్త:**

శ్రీరామ జన్మభూమి అయోధ్య మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య నుంచి గ్రామగ్రామానికి అందిన అక్షింతలను బుధవారం మండల కేంద్రంలో రాధాకృష్ణ కోలాట బృందం ఆధ్వర్యంలో మేళతాళాలతో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. కోలాట బృందం అధ్యక్షురాలు మారబోయిన పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. కోలాట బృంద సభ్యులతో పాటు వీహెచ్‌పీ సభ్యులు పాల్గొని జైశ్రీరాం నినాదాలతో మేళతాళాలతో ఇంటింటా తిరుగుతూ అక్షింతలు



అందజేశారు. ఈ కార్యక్రమంలో వందనపు శ్రీధర్, దారా రమేష్, మారబోయిన శ్రీనివాసరావు, బాపట్ల ప్రభావతి, లలతి, అనీత, ప్రమీల, సరిత, అశ్విని, జ్యోతి, లక్ష్మీ పాల్గొన్నారు.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సీఎండీ బలరాంకు అభినందనలు తెలిపిన చైర్‌పర్సన్ దంపతులు

**కొత్తగూడెం, జనవరి 3 – ప్రభాతవార్త:**

సింగరేణిలో సమర్ధవంతమైన అధికారిగా పేరు గాంచిన డైరెక్టర్ (పా) బలరాంకు సంస్థలోని అత్యున్నత స్థానమైన సీఎండీ బాధ్య తలను ప్రభుత్వం అప్పగించింది. సింగరేణి సీఎండీగా నియమాకం కావడం పట్ల బలరాంకు కొత్తగూడెం మున్సిపల్ చైర్‌ఫర్సన్ కాపు సీతాలక్ష్మీ, టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ దంపతులు అభినందనలు తెలిపారు. గత ఐదేళ్లుగా సంస్థలోని వివిధ విభాగాలకు డైరెక్టర్‌గా సమర్ధవంతమైన సేవలు అందిం చారన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

## పెయింటింగ్ యూనియన్ ఎన్నికలు



**కొత్తగూడెం, జనవరి 3 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెయింటింగ్ ఎన్నికలకు గాజుల రాంచందర్, బండ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. 325 మంది పెయింటింగ్ కార్మికులు ఉండగా అందులో నలుగురు పెయింటింగ్ కార్మికులు ఈఎన్నికల్లో నామినేషన్ వేశారు. ఈ ఎన్నికలు మంగళవారం జరుగగా 211 మంది కార్మికులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. యూనియన్ ఎన్నికల్లో రాజూరి దిలీప్‌కుమార్ అనే పెయింటింగ్ యూనియన్ ఎన్నికల్లో ఎనిమిది ఓట్ల తేడాతో ప్రత్యర్థులపై గెలుపొందారు. గాజుల రాంచందర్, బండ్ల కృష్ణ, నరసాపురం నాగేందర్, పరిమళ నరసయ్య, వేమూరి నరసయ్య, సందెల దుర్గారావు, ఎండీ యాకూబ్, దాసరి శ్రీను, రుద్రయ్య, చిట్టిబాబు, రాజు, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అపజయం స్వయంకృతాపరాధం

### సీనియర్ నాయకులు జక్కుల

**అశ్వారావుపేట రూరల్: ప్రభాతవార్త**



బిఆర్ఎస్ అపజయం కేవలం స్వయంకృతాపరాధమని ఆపార్టీ సీనియర్ నాయకుడు జక్కుల రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అశ్వారావుపేట గ్రామంలో మాజీ ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పార్టీ సమీక్షలో రాంబాబు మాట్లాడుతూ.,మెచ్చా నాగేశ్వరరావు ప్రజలమనిషని, ఐతే కొందరు క్షేత్రస్థాయిలో ఈ ప్రగతిని ప్రజలదాకా చేర్చడంలో సైంధవ పాత్ర పోషించడం వల్లనే ఈనాడు ఈ దుస్థితి దాపురించిందని నొచ్చుకున్నారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించుకుని నేలవిడిచి సాము చేయడం మానితే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి మంచి ఫలితాలను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మహాసభల్లో పాల్గొననున్న కొత్తగూడెం కవి రాజేష్

**కొత్తగూడెం, జనవరి 3 – ప్రభాతవార్త:**



ఈ నెల 5,6,7 తేదీల్లో రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలలో గజల్ కవిగా, నిర్వాహకుడిగా కొత్తగూడెంకు చెందిన కవి రాజేష్ పాల్గొననున్నారు. తెలుగు మహాసభలలో భాగంగా వేయి కవితల నీరాజనం, కవి సమ్మేళనం, కథా పఠనం కార్యక్రమాల్లో రాజేష్ పాల్గొననున్నారు. అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో పాల్గొనబోతున్న రాజేష్‌కు జిల్లా కవులు, కళాకారులు కొత్తపల్లి శేషు, తూముల శ్రీనివాస్, నాగులపల్లి కృష్ణ, తాతోలు దుర్గాచారీ, కనకదుర్గ, కాంపెల్లి బాలు అభినందించారు.

## మణుగూరులో 9421 దరఖాస్తులు



### - ముమ్మరంగా ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3 :**

మణుగూరు మండలంలో ముమ్మరంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు మణుగూరు మండల, మున్సిపాలిటీలో కలిపి మెత్తం అత్యంత 9421 ధరఖాస్తులు అధికారులు స్వీకరించారు. ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం మణుగూరు మండలంతోపాటు మణుగూరు మున్సిపాలిటీలో నిర్వహించి ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. ఇప్పటి వరకు మణుగూరు మండలంలో 4197 దరఖాస్తులు వచ్చినట్లు, 10 గ్రామ పంచాయతీల్లో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో కే. చంద్రమౌళి తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీలో 5224 దరఖాస్తులు స్వీకరించినట్లు,10 వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 6 వరకు ప్రజాపాలన కొనసాగుతుందని వారు తెలిపారు.

## మణుగూరు ఏరియా ప్రభుత్వ అస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సునీల్

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3 :**

మణుగూరు ఏరియా ప్రభుత్వ అస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సునీల్‌ను



నియమించినట్లు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవి బాబు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ఏఎస్పీ పరితోష్ పంకజ్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బుధవారం భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు ఏ.శ్రావణ్‌కుమార్, అనిల్‌కుమార్, ఎల్.సాయిబాబాలు మర్యాదపూర్వకంగా ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం శ్రీలక్ష్మితాయారు అమ్మవారి సన్నిధిలో అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణ అక్షింతలు వితరణ గావించారు. ఏఎస్పీ వెంట పట్టణ ఎస్సై మధుప్రసాద్ ఉన్నారు.




# అయోధ్య నుండి వచ్చిన శ్రీరాములవారి
# అక్షింతల శోభాయాత్ర

**-శోభయాత్రకు తరలివచ్చిన భక్త సందోహం**
**-22న అయోధ్యలో రామ మందిరం ప్రతిష్ట**
**-అదేరోజు ఆంజనేయ దేవాలయంలో హోమం**




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

అయోధ్య నుండి శ్రీరాముల వారి అక్షింతలు ఖమ్మం చేరుకున్నాయి. ఆ అక్షింతలను పండితులు ఆంజనేయస్వామి దేవస్థానం శ్రీరాం నగర్ రోడ్ నెం.9లో భక్త జన సందోహంలో వీది వీది ఊరేగిస్తూ శ్రీరాంనగర్ 2 నుండి 13 వరకు కోలాటం ఆడుతూ జైశ్రీరాం అంటూ భారీ భక్త జనంతో సందడి చేశారు. రోడ్లంతా జై హనుమాన్, జై శ్రీరాం కీర్తనలు మారుమోగాయి. ఈనెల 22న అయోధ్యలో రామ మందిరం ప్రతిష్ట రోజున అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఉదయం 10 గంటల నుండి ప్రత్యేకంగా హోమం నిర్వహించబడుతుందని కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, వెంకన్న, నాంచారయ్య, వలాదవరావు, కృష్ణారెడ్డి, నాగేంద్రబాబు, తన్నీరు శ్రీను, రమా, అంజమ్మ, భాగ్యలక్ష్మి, స్వప్న, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## చర్లలో వెలసిన మావోయిస్టు వాల్ పోస్టర్‌లు




చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం మావోయిస్టు వాల్ పోస్టర్‌లు దర్శనమిచ్చాయి. ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణికై ఉద్యమిద్దాం .. తెలంగాణ ప్రాంతంలో - ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పండి ! ఉపా కేసులను రద్దు చేయండి, ఎన్ఐఏ దాడులను ఆపండి, ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజం కావాలని, సీపీఐ (మావోయిస్టు)పై అనుబంధ ప్రజాసంఘాలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయండి, ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయండి, ప్రశ్నించండి, కేసీఆర్ కుటుంబం అవినీతిపై వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చేయండి అంటూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరిట వాల్ పోస్టర్‌లు దర్శనమిచ్చాయి.

# భద్రాద్రిలో నెహ్రూ కప్ సందడి

**-28 ఏళ్ళుగా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు**
**-ప్రభుత్వ గుర్తింపుకు నోచుకోని వైనం**
**-మైదానాన్ని తీర్చిదిద్దితే మరింత శోభ**
**-నెహ్రూ కప్ వ్యవస్థాపకులు అశోక్, బాలయోగి**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీలో క్రికెట్ నెలకొంది. 28వ నెహ్రూ కప్ తాళ్ళూరి భారతిదేవీ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా సాగుతుంది. స్థానిక క్రికెట్ గ్రౌండ్ క్రికెట్ అభిమానుల కేరింతలతో హోరెత్తుతోంది. డిశంబర్ 26న నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కాగా జనవరి 7తో ముగియనుంది. ఒకటి కాదు .. రెండు కాదు . ఏకంగా 28 ఏళ్ళ పాటు నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు జరగడం విశేషం. ఇది తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ భారత దేశంలో రికార్డుగా పరిగణించవచ్చు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ పేరు మీదుగా రెండు దశాబ్దాలకు పైగా క్రికెట్ టోర్నమెంట్ జరిగిన సందర్భం లేదు. భద్రాచలం పుణ్యక్షేత్రానికి, నెహ్రూ కప్‌కే ఈ ఘనకీర్తి చెందుతుంది. నెహ్రూ కప్ నిర్వహణ ద్వారా ఎంతో మంది యువ క్రీడాకారులు వెలుగులోకి వచ్చి తమ ప్రతిభ పాటవాలు చాటి రాష్ట్ర, దేశవాళి క్రికెట్ పోటీల్లో రాణిస్తున్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఇంత పెద్ద రికార్డు సృష్టించిన నెహ్రూ కప్‌కు మాత్రం గత ప్రభుత్వాల నుండి ఏ మాత్రం గుర్తింపు లభించకపోవడం విశేషం. 1994వ సంవత్సరంలో సింగూర్ కేటీపీఎస్‌లో విద్యుత్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న వాతాడి దుర్గాప్రసాద్, భద్రాచలం గిరిజన గురుకులంలో చరిత్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న తోటమళ్ళ బాలయోగిలు ఈ నెహ్రూకప్‌ను స్థాపించగా స్థానికుల సహాయ సహకారాలతో ఇంత పెద్ద క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ ఈ ఏడాది 28వ సారి కూడా నెహ్రూకప్‌ను నిర్వహిస్తున్నారు.



**-మైదానాన్ని తీర్చిదిద్దితే మరింత శోభ**
**-బాలయోగి, అశోక్**

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం అభివృద్ధి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు బాల యోగి, అశోక్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. తాళ్ళూరి పంచాక్ష రయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చక్కని కళావేదిక నిర్మించారని, ఈ వేదిక అన్ని ప్రోగ్రాంలకు చక్కగా ఉపకరిస్తోందని, మైదానంలో బాత్రూమ్‌లు ఏర్పాటు చేయకపోవడం వల్ల అనేక మంది క్రీడాకారులు, వాకర్స్ చాలా ఇక్కట్లకు లోనవుతున్నారని వాపోయారు. అదే విధంగా ఇంత పెద్ద క్రికెట్ ఆదరణ ఈ ప్రాంతంలో ఉన్నప్పటికి మైదానంలో స్టేడియం నిర్మాణం చేపట్టకపోవడం విశేషం. గతంలో అనేకసార్లు ఈ విషయం తెరపైకి వచ్చినప్పటికి గత మంత్రులు పదే పేద స్టేడియం నిర్మాణం చేస్తామని చెప్పగా, ఆచరణకు నోచుకోలేదని నొచ్చు కున్నారు. ఇంత చక్కని మైదానంలో స్టేడియం నిర్మాణం చేస్తే క్రికెట్ పోటీలు చక్కగా చూసే భాగ్యం క్రికెట్ అభిమానులకు దక్కుతుందని, ఆ దిశగా నూతన ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.



## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బుధవారం మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ఖమ్మం కార్పొరేషన్ 39, 40వ డివిజన్‌ల పరిధిలోని మేదర బజార్ సెంటర్, శుక్రవారపేట పద్మశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమమును పరిశీలించారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే ప్రజలకు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ మదురి ప్రసాద్, 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ, ఏఈలు, తదితర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3 ః

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు, బూర్గంపాడు, అశ్వాపురం మండలాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఉదయం 10 గంటలకు బూర్గంపాడు మండలంలోని అంజనాపురం గ్రామంలో, అశ్వాపురం మండలంలో మధ్యాహ్నం 12 గంటలకు తుమ్మలచెరువు గ్రామంలో, మణుగూరు మండలంలో మధ్యాహ్నం 2 గంటలకు పగిడేరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజా పాలనను పరిశీలించిన డీఎస్పీ రాఘవేంద్రరావు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3 ః



మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు బుధవారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలలో అభయహస్త ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు తరలివచ్చిన గ్రామాల ప్రజల ఏలాంటి ఇబ్బందుల లేకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన గ్రామసభలకు విశేషస్పందన

అశ్వాపురం,జనవరి03,ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాలక్ష్మి రైతుభరోసా ఇందిరమ్మ ఇండ్లు గృహజ్యోతి చేయూత గ్యారెంటీలను అమలు పరచేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలకు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుంది.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం జగ్గారం నెల్లిపాక రామచంద్రాపురం గొందిగూడెం ఎలకలగూడెం మనుబోతులపాడు పంచాయతీలలో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు.గొందిగూడెం టీమ్ లీడరుగా పీఆర్ ఏఈ చక్రధర చారి జగ్గారం టీమ్ లీడర్గా తహశీల్దార్ ఎ నరేష్ నెల్లిపాక రామచంద్రాపురం టీమ్ లీడర్గా ఎంపీఓ శ్రీనివాస్ ఎలకలగూడెం మనుబోతులపాడు టీమ్ లీడరుగా ఎంపీడీఓ వరప్రసాద్ బాధ్యతలు నిర్వర్తించారు.

## ప్రజాపాలన గ్రామసభలను సందర్శించిన ఎంపీపీ

అశ్వాపురం,జనవరి03,ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను అమలు పరచేందుకు బుధవారం మండలంలోని జగ్గారం నెల్లిపాక రామచంద్రాపురం గొందిగూడెం ఎలకలగూడెం మనుబోతులపాడు పంచాయతీలలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభలను ఎంపీపీ ముత్తినేని సుజాత సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## చేతిపంపు ప్రారంభించిన సర్పంచ్

పినపాక, జనవరి 03, ప్రభాతవార్త

మండల పరిధిలో గల పోట్లపల్లి గ్రామ పంచాయతీలో పిఎం ఏజీవై పథకంలో మంజూరైన చేతిపంపు పనులను సర్పంచ్ కల్యాణి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళ్యాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ గడ్డిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారు రూ.60 వేల నిధులతో పిఎంఏజివై పథకంలో మంజూరైన చేతిపంపు పనులు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి లింగయ్య, వార్డు సభ్యులు తోలెం కృష్ణ, బడే కృష్ణ, గుట్టయ్య, వాణిశ్రీ, రమేష్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# దరఖాస్తు ఫారాలు అధికారులే అందజేస్తారు

పినపాక, జనవరి 03, ప్రభాతవార్త



ప్రజా పాలన దరఖాస్తు ఫారాలను గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరిగి ముందు రోజే అందిస్తారని తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రజలెవరూ బుక్‌స్టాల్ జిరాక్స్ షాపుల వద్ద దరఖాస్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం మండలంలో బుధవారం సీతంపేట గ్రామ పంచాయతీలో ఎంపిడిఓ చంద్రశేఖర్, సర్పంచ్ శివశంకర్, పోట్లపల్లి పంచాయతీలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, సర్పంచ్ తోలెం కల్యాణి, దుగినేపల్లి పంచాయతీలో వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి పంచాయతీలో ఎంపిఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. సీతంపేట పంచాయతీలో జరిగిన సభకు ఎంపిపి గుమ్మడి గాంధీ, వైస్‌ఎంపిపి కంది సుబ్బారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ప్రజా పాలన కేంద్రాల వద్ద అధికారులు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. దరఖాస్తు నింపడంలో సైతం హెల్ప్ డెస్క్ సెంటర్లు ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులను అభినందించారు. వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తులో ఖాళీలు పూర్తి సమాచారంతో పూర్తిచేసి అధికారులు స్వయంగా అందజేసి రసీదు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తుల విచారణ అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అనంతరం ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుతో పాటు నూతన రేషన్ కార్డులకు సైతం దరఖాస్తులు ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీరభద్రప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ, ఏఈ కావ్య, విద్యుత్ సబ్‌ఇన్స్‌పెక్టర్ వీరారెడ్డి, ఏపీఓ జ్యోతి, ఉపసర్పంచ్ కొండేరు నాగభూషణం, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మెడికల్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## అండగా నిలుస్తా..

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ కార్యకర్తల సమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3 :




సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని ఎవ్వరూ ఆధైర్యపడవద్దని అండగా ఉంటానని మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వ. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం రాత్రి మణుగూరు ఏరియా పీవీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికార పార్టీ అనేక రకాల ప్రలోభాలు పెట్టినా లొంగకుండా టీబీజీకేఎస్ నాయకత్వంకు అండగా నిలబడి 728 ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఏరియాలో కార్మిక వర్గానికి మర్ని సేవలు అందజేసే విధంగా పని చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, సీహెచ్‌వీ రెడ్డి, వర్మ, మునిగెల రమేష్, సీహెచ్ అశోక్, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు అభినందనీయం

పినపాక, జనవరి 03, ప్రభాతవార్త



నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సంస్థ సేవలు అభినంద నీయమని మండల ఎంపిపి గుమ్మడి గాంధీ అన్నారు. మండల పరిధిలోని తోగ్గూడెం లోని జిఎస్ఎస్ డే కేర్ సెంటర్‌లో 80 మంది నిరుపేద విద్యార్థులకు బుధవారం ఎంపిపి గుమ్మడి గాంధీ దుప్పట్లు, స్వెటర్లు, బొమ్మలు, సబ్బులు, పేస్టులు, పౌడర్లు, స్నాక్స్, గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలన్నారు. గ్రేస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి చింతపంటి సత్యం, చైల్డ్‌కేర్ సెంటర్ ఇన్‌ఛార్జి బడేసాగర్, ఉపాధ్యాయురాలు మైపా రమాదేవి, కాంతమ్మ, సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణారెడ్డి, శ్యామూల్, డే కేర్ సెంటర్ సిబ్బంది, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీరామ అక్షింతలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3 :



మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారం గ్రామంలో బుధవారం అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాముని అక్షింతలు అందజేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఆర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన సీఐ శివప్రాద్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బుధవారం తన నివాసంలో పినపాక మండలం ఏడూళ్లబయ్యారం సీఐ శివప్రసాద్, ఏస్సై నాగూల్‌మీరాలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపిటిసి

**మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం**

పినపాక, జనవరి 03, ప్రభాతవార్త

మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన కారం సంతు (28) అనారోగ్య కారణంతో బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి చింతపంటి సత్యం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. మృతుని కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడడంతో దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి ఎంపిటిసి సత్యం మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్తి లక్ష్మయ్య, సుమన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండ రామాలయంలో లక్షతులసి అర్చన వైభవం





*వైరా, జనవరి03,ప్రభాతవార్త:*

వైరా కోదండ రామస్వామి వారి దేవాలయంలో ధనుర్మా ప్రయుక్త శతసహస్య లక్ష తులసీదళార్చన వైభవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ శోభాకృత నామ సంవత్సర మార్గశిర బహుళ దివ్య సప్తమి బుధవారం 9గంటలకు వైరా పట్టణ సంరక్షణ, భక్తుల శ్రేయస్సు కొరకు ఆలయంలో వేంచేసి ఉన్న స్వామి వారి దివ్యమూర్తులకు నవ కలిసపనం, విశేష పుణ్యపద శత సహస్ర లక్ష తులసి పూజను అత్యంత వైభవంగా నిర్వహించామని ఆలయ అర్చకులు ఆరుట్ల సతీష్‌కుమార్‌చార్యులు తెలిపారు. ఒకరోజు ముందు నుండే లక్షార్చిన తులసీ దళాలను మహిళా భక్తులు శ్రీరామ జయ రామ జయజయ రామ



అంటూ భక్తి పారవశ్యంతో ఏర్పాట్లు చేశారు. కనుల పండుగగా కోదండ రామునికి లక్ష తులసి అర్చన వైభవం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులు శ్రీరామ భక్త మహిళా భక్తులు పెద్దఎత్తున పాల్గొని భజనలు చేసూనత 108 సార్లు హనుమాన్ చాలీసా జపిసూనత శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ శ్రీరామ సంకీర్తన చేసూనత అర్చకులు అందించిన అక్షింతలను స్వీకరించారు. అనంతరం తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి దంపతులు గజ్జల కృష్ణమూర్తి, మణెమ్మ దంపతులు మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజు దంపతులు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, మిట్టపల్లి మహాలక్ష్మి, వజినేపల్లి సునీత, నాళ్ళ నాగమల్లేశ్వరి, రంగా వాసవి, కొదుమూరి భాగ్యలక్ష్మి, కొప్పురావూరు ఝాన్సి, రంగా సుశీల, మిట్టపల్లి అనురాధ, శ్రీరామ భక్త మహిళా బృంధం పాల్గొన్నారు.

## 9వ వార్డులో ప్రజా పరిపాలన దరఖాస్తు స్వీకరణ

*వైరా, జనవరి03,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నందు ప్రజాపరిపాలన



అభయహస్తం 6 గ్యారెంటీలు 5వ రోజు కార్యక్రమంలో భాగంగా వైరా మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలో కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన ప్రజా పరిపాలన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ హాజరయ్యారు. తదనంతరం వార్డులోని ప్రజలు ప్రజా పరిపాలన పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జైపాల్, సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, మున్సిపాల్ కమీషనర్ వి.కరుణాకర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ సూర్యదేవర వింద్యారాణి, మున్సిపాల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద సంఘటనపై పీవో వివరణ

*సత్తుపల్లి, జనవరి03,ప్రభాతవార్త:*

సింగరేణిలో జరిగిన యువకుల ప్రమాదం విషయమై జేవీఆర్‌ఓసీ పీవో ఎస్ వెంకటాచారిని బుధవారం ప్రభాత వార్త అడగగా, తాను సెలవులో ఉన్నానని, జరిగిన విషయం తెలిసిందని, ఇది కాంట్రాక్టు బేసిక్‌లో యువకులను తీసుకున్నారని, జరిగిన నష్టం కాంట్రాక్టర్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. హాస్పిటల్‌లో అయ్యే ఖర్చులతో పాటు తిరిగి వారు ఆరోగ్యంగా అయ్యేంత వరకు ప్రతి నె ల కాంట్రాక్టర్ జీతం చెల్లించాల్సి ఉంటుందని పీవో వివరించారు.

## పడమర లోకారంలో ప్రజాపాలనా గ్రామ సభ



*కల్లూరు, జనవరి 3, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా బుధవారం కల్లూరు మండల పరిధిలోని పడమర లోకవరం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో తహశీల్దార్ కె. సాంబశివుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల గురించి, ప్రజాపాలన దరఖాస్తుదారులకు ప్రభుత్వం, నిరుపేదలకు కల్పిస్తున్న దరఖాస్తులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి రూప, ఏపిఎం వెంకట్రామారావు, ఆర్ఐ అన్వర్, వీఆర్ఏలు సునీత, నాగేశ్వరరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఏపిఓ హేమమాలిని విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి విద్యతోనే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చు

### గురుకుల ప్రవేశ పరీక్ష గైడ్స్, ఎగ్జామ్ ఫ్యాడ్స్ వితరణ



*కొణిజర్ల, జనవరి03,ప్రభాతవార్త:*

మంచి విద్యతోనే మెరుగైన సమాజాన్ని నిర్వహించడం సాధ్యమవుతుందని సురక్షా హెల్ప్‌లైన్ ట్రస్ట్ డైరెక్టర్, ప్రజా వైద్యులు పాపగంటి నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల ప్రిపరేషన్‌కు అవసరమైన స్టడీ మెటీరియల్ గైడ్స్, ఎగ్జామ్ ఫ్యాడ్స్‌ను సురక్షా హెల్ప్ లన్ ట్రస్ట్ అధ్యక్షులు పాపగంటి నాగేశ్వరరావు, సిఆర్‌పిఎఫ్ జవాన్ పాపగంటి చిరంజీఇలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సత్యావతితో కలిసి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మనం ఏది సాధించాలన్నా అది కేవలం విద్య ద్వారా మాత్రమే సాధ్యమని, అంతటి ప్రాముఖ్యత ఉన్న విద్యను, ఉన్నత బోధనల ద్వారా ప్రతి విద్యార్థి నేర్చుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకొని మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరి విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపగంటి అనిల్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు చిన్నబాబు, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాములునాయక్

*కొణిజర్ల, జనవరి03,ప్రభాతవార్త:*



కొణిజర్ల మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ మౌలానా తల్లి జాన్ ఇటీవలే అనారోగ్యంతో చనిపోయారు. ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి బుధవారం వైరా నియోజకవరనగ మాజీ శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా నాయకులు బోడపోతుల బాబు ఇంటి వద్ద తేనేటి విందుకు హాజరై స్వీకరించి ముఖ్య కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు, దొండపాటి శ్రీనివాసరావు, జట్ల శ్రీనివాసరావు, బండారు కృష్ణ, రాంబాబు, పాసంగులపాటి శ్రీనివాసరావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



*ఇల్లందు,అర్బన్,జనవరి3, ప్రబాతవార్త2:*

అణగారిన,వెనుకబడిన వర్గాల అభివృద్ధితో పాటు బాలికా విద్య కోసం పోరాటం చేసిన సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 193వజయంతి వేడుకలను ప్రభుత్వ డిగ్రి కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భగ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్



పోలారపు పద్మా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళిలర్పించారు.అనంతరం అమె మాట్లాడుతూ,సావిత్రిబాయి భారతీ సంస్కృతి సాంప్రదాయలను కాపడటంతోపాటుఅనగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటు పడిందన్నారు.వెనుకపాటు తనానికి విద్య లేకపోవటమే కారణమని గుర్తించి మహిళలు సైతం విద్యను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలు సైతం నెలకొల్పిందన్నారు.అంతటి గొప్ప సంఘంసంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్,బిందుశ్రీ, ఇంద్రాణి,శ్రీకాంత్, సురేందర్,వెంకటేశ్వర్లు,సూజాత తదితరులు పాల్గొన్నారు.ఇదిఇలా ఉండగ సింగరేణి పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలేజయంతి వేడుకలకు పాఠశాల ప్రధానోపాద్యాయుడు టీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,సావిత్రిబాయి పూలే చేసిన సామాజిక కార్యక్రమాలు తో పాటు బాలిక విద్య కోసం పాటు పండిదన్నారు.అనంతరం అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియమ్మ,నర్సమ్మ, పద్మావతి, ధనలక్ష్మి, విష్ణుప్రియ, రవీందర్,వీరన్న,లక్ష్మినారయణ తదితరులు పాల్గొన్నారఉ.

## ఆటవీశాఖ అధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జీఎం



*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త3:*

భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అటవీశాఖ అధికారులు భీమానాయక్, (సీపీఎఫ్ఓ వరంగల్)కృష్ణగౌడ్‌లను కఇల్లందు సింగరేణి ఏరియా జీఎం జాన్ ఆనంద్ మంగళావారం మర్యదపూర్వకంగా అమె చాంబర్‌లో కలిసారు.కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాల కప్పి,మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగఇల్లందు ఏరియా సింగరేణి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యమ్రంలో ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య,ఎస్టేట్ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన తుమ్మల

## - ఇరిగేషన్ పనులపై తుమ్మల అసంతృప్తి-ఆదునాతన పద్ధతుల్లో పనులు పూర్తిచేయాలని ఆదేశాలు

### హాజరైన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు

*దమ్మపేట, జనవరి 3 (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌజ్ పనులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం పర్యవేక్షించారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఉమ్మడి జిల్లాలు ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాలతో కలిసి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించారు. అధికారులు ప్రాజెక్టు పనులు ఎంత వరకూ పర్యయ్యాయి, ఇంకా ఎక్కడ నిర్మాణాలు చేపట్టాలి అనే దానిపై మ్యాప్‌లో మంత్రికి చూపించారు. ఈ నేపధ్యంలో అధికారులతో జరిగిన సమీక్షలో ప్రాజెక్టుకు సంబంధించి నత్తనడకన ఉన్న ఇరిగేషన్ పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలంలోపు గ్రౌండ్ కాంక్రీట్ పనులు మొత్తం పూర్తి అవ్వాలని ఆదేశించారు. దాదాపు రూ.7500ల కోట్లు ఖర్చు పెట్టి కనీసం 7 ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేకపోతే ప్రాజెక్టుపై రైతులలో ఆశలు సన్నగిల్లుతాయని కావున





సకాలంలో పనులు పూర్తిచేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై ఇప్పటికే మూడు పంప్ హౌస్ పనులు పూర్తికాగా మరొక పంప్ హౌస్ నిర్మాణంలో ఉందని, టెన్నల్స్ పనుల వలన ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించి రహదారులు, రైల్వే బ్రిడ్జీలు, ఫారెస్ట్ సంబంధించి అడ్డంకులు వస్తే వెంటనే అధికారులు అందుకు సంబంధించిన భూ సేకరణ చేసి కలెక్టర్లతో మాట్లాడి పనులు పూర్తి చేయాలని కోరారు. అధునాతన పరికరాలు వినియోగించుకొని పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ముందుగా యాతలకుంట పనులు పూర్తి చేయాలని తద్వారా సత్తుపల్లి ట్రంకుకు నీరు చేరుకోవడం ద్వారా టెన్నల్స్‌తో పని లేకుండా ఈ సంవత్సరమే వైరా రిజర్వాయర్‌కు కూడా గోదావరి నీళ్ళు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇంకా భూసేకరణ చేయడానికి కావల్సిన నిధులను నీటి పారుదల, ఆర్థిక శాఖ మంత్రులతో మాట్లాడం జరిగిందని వాటికి సంబంధించిన నిధులు కూడా కేటాయించి ఈ ఏడాది 1.5లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం నుండి ఏ అనుమతి కావాలన్నా సంబంధిత మంత్రితో మాట్లాడి అనుమతి ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సిఇఇ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎ శ్రీనివాస్‌రెడ్డి, ఇఇ సురేష్, డిఇ కృష్ణ, ఆలపాటి రామచంద్రప్రసాద్, కొయ్యల అచ్యుతరావు,కెవి, కాసాని నాగప్రసాద్, బత్తుల అంజి, కొమ్ము చిన్నవెంకయ్య, నాయుడు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను ప్రతీ పేద కుటుంబానికి అందించడమే లక్ష్యం

*అశ్వారావుపేట అర్బన్, (ప్రభాతవార్త):*

మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పేరాయిగూడెం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన అభయహస్తం గ్రామ సభల్లో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ గ్రామ సభల్లో ప్రజలు పలు పథకాల అములకోసం చేసుకున్న దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రతీ ఒక్క పేద కుటుంబానికి అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లక్ష్యమని అన్నారు. ఈ సభల ద్వారా ఈనెల 6వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ సభల్లో ప్రభుత్వం కల్పించిన మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు,





గృహజ్యోతి,చేయూత పథకాల గురించి దరఖాస్తు చేసుకోవచ్చునని వీటిలో మీరు ఏ పథకానికి అర్హులో వాటికి దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఒకవేళ దరఖాస్తు పూర్తి చేసుకోలేని వారు సభల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను వినియోగించుకోవాలని బయట ఎవరికి డబ్బులు ఇచ్చి దరఖాస్తులు నింపుకోవద్దని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కృషిచేస్తానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రతీ ఒక్క పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఒ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సర్పంచ్ అట్టం రమ్య, నార్లపాటి సుమతి, ఎంపిటిసిలు భారతి, తిరుమల, మిండా హరికృష్ణ, సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జనవరి 3 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఉత్సవాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ సైన్స్‌ఫెయిర్‌ను జారె ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో రూపొందించబడిన పలు ప్రదర్శనలను తిలకించారు. ఈ క్రమంలో వారితో మాట్లాడి ప్రయోగాల పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి






పైడి వెంకటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు, గురుకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేటలో సావిత్రిబాయి 193వ జయంతి

*అశ్వారావుపేట రూరల్, జనవరి 3 (ప్రభాతవార్త):*

మండల కేంద్రం అశ్వారావుపేటలో సావిత్రిబాయిపూలే 193వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో బుధవారం మహాత్మజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంకత మల్లిఖార్జునరావు, అంకోలు వెంకటేశ్వర్రావు, కైలా శ్రీరాములు, దేవరకొండ త్రినాద్, మైనం రామకృష్ణ, కిలారి మార్కండేయ, ప్రసాద్, శ్రీను, ఎస్‌కె పాషా, బుసి పాండు, మహేష్, నరేందర్, వీరంకి నాగ సుబ్బారావు, రామారావు పాల్గొన్నారు.






## గ్రామ సభను సందర్శించిన కలెక్టర్



*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 3, (ప్రభాతవార్త):*

మండలంలోని మొండివెర్ర గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల సందర్శించారు. ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు దారులు అధికారులకు దరఖాస్తులు అందజేసిన తరువాత వారి వద్ద నుండి తప్పని సరిగా రసీదు పొందాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన టిజివో సంఘం



*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 3, (ప్రభాతవార్త):*

టిజివో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ, మార్కెటింగ్, చేనేత అనుబంధ సంస్థ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన స్వగృహంలో బుధవారం మర్యాద కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన



సంవత్సర సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినాయణను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిజివో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, వైస్ ప్రెసిడెంట్ డా. రమేష్ బాబు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్‌గా నాయుడు నాగమణి

*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 3, (ప్రభాతవార్త):*

దమ్మపేట విశాల సహకార సంఘం నూతన సొసైటీ డైరెక్టర్‌గా నాయుడు నాగమణి బుధవారం నియమితులయ్యారు. గత కొన్ని నెలల క్రితం సొసైటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నాయుడు చెన్నారావు మృతి చెందగా, ఆయన స్థానంలో ఆయన సతీమణి నాయుడు నాగమణిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో సొసైటీ డైరెక్టర్‌గా నియమించినందుకు బాధ్యతో విధులు నిర్వహిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పేరు పేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి దరఖాస్తును పరిశీలిస్తాం

-సందేహాలు ఉంటే గృహ సందర్శన చేస్తాం -అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీ పథకాలు







**కారేపలి, జనవరి 3, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం అమలు చేయనున్న ఆల్ గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజా పాలన గ్రామసభ లో దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించడంతోపాటు ఏవైనా సందేహాలు ఉంటే గృహ సందర్శన చేస్తామని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు సింగరేణి మండలం సింగరేణి మండలం మాణిక్యారం గాదపాడు పేరుపల్లి కొత్త కమలాపురం పాత కమలాపురం గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు మాణిక్యారం గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతు దరఖాస్తు ఫారంలో పొందుపరిచిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి టిక్ చేయాలన్నారు రైతులకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలు లేకపోతే భూముల వివరాలను తెలియజేయవచ్చు అన్నారు అదేవిధంగా ఇతర సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు ద్వారా తమ ఫిర్యాదులను అధికారులకు అందజేయవచ్చు అన్నారు ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సభల్లో భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను అందజేస్తున్నారు. గ్రామ సభలలో సహాయక దరఖాస్తు ఫారాలను అందజేస్తున్నారు, గ్రామ సభలలో సహాయక సిబ్బంది ఏర్పాటు చేసి దరఖాస్తులు నింపడంతో లబ్ధిదారులకు సులువుగా తమ దరఖాస్తు అందించే ప్రక్రియ చేపట్టినట్టు తెలిపారు గ్రామ సభకు ముందుగా ఆయా గ్రామసభల బాధ్యులు సింగరేణి మండల తహసిల్దార్ వంకాయల సురేష్ కుమార్, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్ కే లక్ష్మి లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చదివారు. ప్రసంగం అనంతరం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. కాగా మొదటి ప్రకటించిన షెడ్యూలు మార్చడంతో గ్రామాలలో అధికారులు....




## ప్రజా పాలన సభలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

### ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



**కారేపల్లి,జనవరి 3,, ప్రభాతవార్త :**

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గ్రామసభలు సజావుగా నిర్వహించాలని ట్రైనీ కలెక్టర్ మాయాంక సింగ్ సూచించారు మండల పరిధిలోని మాణిక్యారం ప్రజాపాలన గ్రామ సభ నిర్వహణ పనితీరును సమీక్షించారు లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. గ్యారంటీ పథకాలకు సంబంధించి ఇచ్చిన సమాచారంపై అవగాహన కల్పించాలన్నారు పంచాయతీలలో పంపిణీ అయినా దరఖాస్తు ఫారాలు గ్రామ సభలకు తిరిగి వస్తున్నాయా అని ఎంపీడీవోని అడిగారు కాగా పంపిణి చేసిన దరఖాస్తు ఫారాలు 95 శాతం పైగా గ్రామ సభలో సమర్పిస్తున్నట్టు తెలిపారు కార్యక్రమాల్లో ఎంపీడీవో చంద్రశేఖర్ కార్యదర్శి దేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు ఆకస్మిక సందర్శనలు



**కారేపల్లి,జనవరి 3, ప్రభాతవార్త :**

ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా బోధన బోధనేతర సిబ్బందికి సమావేశం నిర్వహించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసారు. తరగతులు, సైన్స్ ప్రయోగాలు జరిగే విధానం అడిగారు. స్టడీ ఉత్తీర్ణత శాతం పెంచాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలి అని, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పూర్తి అయ్యేవరకు అధ్యాపకులు, విద్యార్థుల పై దృష్టి కేంద్రికరిచాలని ప్రిన్సిపాల్ మిట్టగోటి సింహాచలం కు సూచించారు తరగతులును, ప్రమోగశాలలను తనిఖీ చేసి కళాశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు.

## పూలే జయంతిని మహిళా దినోత్సవంగా జరపాలి

**మల్హర్‌రావు, జనవరి 3, ప్రభాతవార్త**

సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా జరపాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతిని కొయ్యూరు కూడలిలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే సాతర జిల్లా నాయిగాన్ గ్రామం వ్యవసాయ కుటుంబంలో 1831జనవరి 3న జన్మించి పూలేతో వివాహం జరిగింది. చదువురాని సావిత్రిబాయి పూలే జ్యతిరావు పూలే భర్త దగ్గర చదువు నేర్చుకుని స్త్రీల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే 1847భర్తతో కలిసి క్షుద్రకులాల బాలికల కోసం పేణేలో మొదటి పాఠశాల ప్రారంభించారని అన్నారు. 19వ శతాబ్దంలో కుల వ్యతిరేఖ ఉద్యమాల్లో స్త్రీ హక్కుల పోరాటంలో సావిత్రిబాయి నిర్వహించిన పాత్ర మరువలేమని, ఆనాటి సామాజిక ఉద్యమంలో నాయకత్వం వహించిన సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, దేశంలో మహిళలు చదువుకోకపోవడం వలన అభివృద్ధికి నోచుకోక సమాజంలో గౌరవం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలని కోరారు.

## అర్హులైన వారంతా దరఖాస్తులు సమర్పించుకోవాలి

**మహాముత్తారం, జనవరి 3, ప్రభాతవార్త**

ప్రజాపాలనలో అందరూ భాగస్వాములు కావాలని, అర్హులైన వారంతా దరఖాస్తులు సమర్పించుకోవాలని మహాముత్తారం జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారధ-దుర్గయ్య అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని సింగారం, రేగులగూడెం గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో మహాముత్తారం జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారధ-దుర్గయ్య పాల్గొని మాట్లాడారు. దరఖాస్తులను ప్రతి ఒక్కరికీ అధికారులు అందుబాటులో ఉంచాలని, ప్రతి ఒక్కరూ ప్రజాపాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫేస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేసే బాధ్యత మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. రేషన్‌కార్డులు లేనివారు నూతన రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. అందుబాటులో లేనివారు కూడా బంధువుల రూపంలో దరఖాస్తు పంపించవచ్చని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారికి చెందాల్సిన ప్రతిఫలాలను అందుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, తాసీల్దారన శ్రీనివాస్, ఏఓ కల్వల సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గాదె రవీందర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ కీర్తిబాయి, మాజీ ఎంపిటీసీ వావిళ్ల పాపయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్, దేవేందర్, బెల్లంకొండ సమ్మయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో పూలే జయంతి వేడుకలు

**కాళేశ్వరం, జనవరి 3, ప్రభాతవార్త**



గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ..ప్రతి విద్యార్థినీ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని, మహిళలు విద్యార్థినీలు అన్ని రంగాల్లో రాణించి ముందకెళ్లాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్‌రెడ్డి, బి.శ్రీశైలం, ఎం.నాగేశ్వర్ రావు, ఇ.రాజేందర్, డి.జ్యోతి, కె.స్వాతి, పాల్గొన్నారు.

## ప్రజా పాలన సభలకు కాంగ్రెస్ నేత మల్లెల సహకారం



**కారేపల్లి, జనవరి 3,, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామ సభలకు సహాయ సహకారాలు బుధవారం అందించారు. మండల పరిధిలోని గ్రామ పంచాతీలలో ప్రజా పాలన గ్రామసభలు జరుగగా పేరేపల్లిలోని గ్రామసభలో దరఖాస్తుదారులు బారులు తీరారు. కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మిత్ర బృందం దరఖాస్తుదారల ఫారాలు నింపి, వారికున్న సందేహాలను నివృత్తి చేసే పనిలో నిమగ్నమయ్యారు. మల్లెల మాట్లాడుతూ... దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను వర్తింపచేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీలకు ఒకే దరఖాస్తు విధానం ప్రవేశపెట్టడంతో లబ్ధిదారులకు సమయము, వ్యయము కలిసి వచ్చిందని అన్నారు. దరఖాస్తుదారులకు ఈ గ్యారెంటీ పథకాలే కాక ఏవైనా సమస్యలు ఉంటే తెల్ల కాగితం రాసి అధికారులకు అందజేయాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు, బానోత్ వీరభద్రం, మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోళ్ళ రమేష్, బండారి నాగేశ్వరరావు డికే, మధ్యాహ్నపు సుధాకర్, నవీన్, మల్లెల జానీ, మల్లెల నరేష్, బుడిగ సుధాకర్, లక్ష్మయాద్రి,బచ్చలకూర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ

**మహాముత్తారం, జనవరి 3, ప్రభాతవార్త**

మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన స్రవంతి-రాజేందర్‌ల వివాహ వేడుకల్లో మహాముత్తారం జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారధ-దుర్గయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు జాడీ కీర్తి, మాజీ ఎంపిటీసీ వావిళ్ల పాపయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు రాజేందర్, పుట్టల దేవేందర్, పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు భారీ స్పందన: కలెక్టర్ గౌతమ్





**కల్లూరు, జనవరి 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమానికి ఖమ్మం జిల్లాలో భారీ స్పందన లభిస్తుందని విపి. గౌతమ్ అన్నారు. బుధవారం కల్లూరు గ్రామపంచాయితీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనా కార్యక్రమానికి జనం అశేషంగా రావడం స్వయంగా దరఖాస్తులను అధికారులకు అందించి, ప్రజల యొక్క స్వీయ దరఖాస్తులను అన్ని గ్రామపంచాయితీలకు అందజేయడం జరిగిందని, ప్రజల నుండి మంచి స్పందనతో పాటు మండలాల్లో ఉన్న అధికారులు సైతం గ్రామాలకు వెళ్ళి ప్రజల యొక్క మనోభావాలను తెలుసుకుని వారి సాదక బాధలను తెలుసుకోవడం గ్రామాలలో సమస్యలపై పర్యవేక్షించడం ఇళ్ళు లేని నిరుపేదలకు, తెలంగాణ పోరాట సాధనలో పాల్గొన్న వారిని గుర్తించడం, రైతులకే కాక కౌలు రైతులకు సైతం తెలంగాణ ప్రభుత్వం భరోసా కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించడం, మహిళలకు గ్యాస్ పథకం అందించడం నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జట్పి సీఈఓ ఇంజం అప్పారావు, కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ లక్కినేని నీరాజ రఘు, ఎంపిడిఓ రవికుమార్, ఎంపిటిసి కొండూరు కిరణ్, కల్లూరు మేజర్ పంచాయితీ ఈఓ ఎస్వీ కృష్ణారావు, అధికారులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీతి నిజాయతీకి మారు పేరు సత్తుపల్లి ప్రజలు

**-ఒక్క పిలుపుకే ప్రభంజనంలా చెల్లి రాఘమయిని గెలిపించారు**
**-ఏ పథకమైనా నాకు రాజకీయజన్మనిచ్చిన సత్తుపల్లి నుండే ప్రారంభిస్తా**
**-డా.మట్టా జన్మదిన వేడుక సభలో మంత్రి తుమ్మల**



**సత్తుపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు నీతి, నిజాయతీ, నిబద్ధతకు మారు పేరుగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఒక్క పిలుపుకు నిశ్వార్ధంతో ప్రభంజనంలా నా చెల్లి డా. మట్టా రాఘమయి దయానంద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పేరు నిలబెట్టారని మీ రుణం జీవితాతం మరిచి పోలేమని ప్రభుత్వ పరంగా ఏ పథకం ప్రవేశ పెట్టినా సత్తుపల్లి ప్రాతం నుండే




ఆ పథకాన్ని అమలు చేసి మీ రుణం తీర్చుకుంటామని రాష్ట్ర వ్యవసాయశాఖ, మార్కెటింగ్ సహకార టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి భర్త దయానంద్ జన్మదిన వేడుకల సందర్భంగా మాధురి పంక్షన్ హాలులో ఆర్యవైశ్య మండల మరియు పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్‌లు ఏర్పాటు చేసిన 200 కేజీల భారీ కేక్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల మధ్య బుధవారం కేక్‌ను కట్ చేసి మట్టా దయానంద్, ఎమ్మెల్యే డా. రాఘమయిలకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు అద్యక్షతన జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తనకు రాజకీయ భిక్ష పెట్టి నలుగురు ముఖ్యమంత్రుల పాలనలో పలు మంత్రుల శాఖలు నిర్వహించి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశానని, ఈ నియోజకవర్గ ప్రజలు నాకు ఇచ్చినటువంటి రాజకీయ జీవితం ధన్యమైందని ఈ సందర్భంగా తుమ్మల అన్నారు.నేను ఏ పార్టీలోకి వెళ్లినా ప్రజల అవసరాల కోసం వారి అభివృద్ధి బాగోగుల కోసం వెళ్లి అసెంబ్లీలో జెండా ఎగరవేశానని నాకు ఏ విధమైనటువంటి స్వార్ధం కానీ, పక్షపాతం కానీ ఏనాడు చూపలేదని ఆయన అన్నారు. ప్రతిసారి తాను నిలబడిన ఎన్నికల్లో తన గెలుపు కోసం పెద్ద యజ్ఞం పని చేశారని, మీరు నా పట్ల చూపిన దయ, కరుణతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత అభివృద్ధి జరిగేలా బాటలు వేస్తానని ఆయన అన్నారు. స త్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చెల్లి డా. రాఘమయి దయానంద్‌లు వైద్య రగంలో ప్రజలకు చేసినటువంటి సేవలు, వారు పడిన కష్టానికి కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఆశీస్సులతో డా. దయానంద్ కోరిక రాఘమయి గెలిచి తీర్చిందని ఆయన అన్నారు. సత్తుపల్లిలో జరిగినటువంటి ఎన్నికకు మీ కోసం ప్రతి కార్యకర్త చేసిన కృషి, పడిన కష్టానికి వారిని గెండుల్లో పెట్టుకొని వారికి కావాల్సి న పనులు చేసి వారి రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే రాఘమయికి మంత్రి సూచించారు. తాను జిల్లాలో ఎక్కడ గెలిచినప్పటికీ సత్తుపల్లి ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పని చేస్తానని అలాగే నా చివరి కోరిక గోదావరి నీళ్లు సత్తుపల్లి వేశ్య కాంతల చెరువుకు తీసుకొచ్చి పూర్తి చేస్తాని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల అన్నారు. సన్మాన గ్రహీత డా. మట్టా దయానంద్ మొన్న జరిగిన ఎన్నికల్లో ధన బలం ముందు ప్రజా బలం గెలిచిందని సత్తుపల్లి ప్రజలు నిరూపించారని వారికి జీవితాంతం రుణపడి ఉంటామని దయానంద్ అన్నారు. నియోజకవర్గంలో 15 ఏళ్ల నుండి అభివృద్ధి జరగలేదని, నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధే తప్ప ఏమీ జరగలేదని డా. దయానంద్ అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులైన డిప్యూటి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఏ పథకమైనా సత్తుపల్లి నుండే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డా.



రాఘమయి దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులుకొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి గణేష్, ఉ దతనేని అప్పారావు, దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్,గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, బత్తుల భరత్, బీసి సంక్షేమ సంఘం జిల్లా అ ధ్యక్షులు నారాయణపు శ్రీనివాస్, సీపిఐ, మొరిశెట్టి సాంబశివరావు గుప్తా, తెలుగుదేశం నాయకులు దండు ఆదినారాయణ, బొంతు శ్రీనివాసరావు, బొంతు భాస్కర్‌రావు, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు



**కల్లూరు, జనవరి 3, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు బుధవారం కల్లూరు పట్టణంలో ఆళ్ళకుంట నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ నరసింహారావు, కెవిఆర్‌లు కేక్ కట్ చేసి అభిమానులకు, నాయకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయానంద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్, దామాల రాజు, దామాల సురేష్‌బాబు, ఎనుముల రాము యాదవ్, కట్టా గోపాలరావు, బాబా, సంపశాల వెంకటకృష్ణ, షేక్ పాషా, గంగుల వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**కల్లూరు, జనవరి 3, ప్రభాతవార్త**



పట్టణ పరిధిలోని తిరువూరు క్రాస్ రోడ్ నందు వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి రెండవ వార్షికోత్సవ వేడుక దేవాలయం నందు జన జాతరను తలపించింది. బుధవారం కల్లూరు పట్టణ పరిధిలోని ఎన్ఎస్‌పి రోడ్‌లో గత ఐదు రోజుల నుండి పండుగ వాతావరణాన్ని తలపించింది. శ్రీ మారెమ్మ తల్లి రెండో వార్షికోత్సవం సందర్భంగా గణపతి, సుబ్రహ్మణ్యస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, యాటపోతుల సమర్పణ భారీ జన సందోహం నడుమ పూజా కార్యక్రమాలు ఘనంగా సాగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు ధన రూపేణా, ధాన్య రూపేణా సహాయ సహకారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థాపకులు మేడ్చర్ల నాగేశ్వరరావు, మరియమ్మ, ఎక్సైజ్ సీఐ రాధా, పూజారి, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెనుబల్లి, జనవరి 03, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వియం. బంజర్ పంచాయితీలో బుధవారం నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణను జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ పరిశీలించారు. ప్రజల నుండి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి స్వీకరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులను తీసుకోవాలని, రాజకీయాలకతీతంగా ప్రతి లబ్దిదారుడిని గుర్తించి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌కు మండల పరిషత్ అధ్యక్షురాలు లక్కినేని అలేఖ్య, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, వియం. బంజర్ సర్పంచ్ భూక్యా పంతులి, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు.

# సావిత్రిబాయి పూలే ఆద్మరాలను పాటించాలి

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
బాలికల విద్య కోసం నిరంతరం పాటు పడిన మహిళ చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే ఆద్మరాలను విద్యార్థులు పాటించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ బి.జె.విద్యాసాగర్ పిలుపు నిచ్చారు.కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను



నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు.ఆమె ఆదర్శాలను విద్యార్థులకు చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో కె.వినోద్‌బాబు,అధ్యాపకులు డి.రాణి, వై.అనిత, కె.రేవతి లక్ష్మి, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, ఎస్‌కె అక్బర్ పాషా,ఎం.లాలయ్య,ఎండి రషీద్, ఎస్‌కె కౌసర్ సుల్తానా, ఎల్.రాజేశ్వరి, లైబ్రేరియన్ గోపాలకృష్ణ, ఆఫీసు సిబ్బంది ఎల్.రాందాస్, పి.వెంకటరత్నం, వై.శివ, డి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండల పిడిఎస్‌యు అధ్యక్షులుగా అతహుస్సమ్

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల పిడిఎస్‌యు అధ్యక్షులుగా అతహుస్సమ్, ఉపాధ్యక్షులుగా శ్రీరామ్,ప్రధాన కార్యదర్శిగా సంతోష్,సహాయ కార్యదర్శిగా కుందన ఎన్నికయ్యారు.అదే విధంగా కమిటి సభ్యులుగా వరలక్ష్మి, అక్షయ, ప్రవీణ్,వర్ధన్, ముకేష్,ఉమేష్‌లను ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కార్యదర్శి వెంకటేష్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించుటకు కృషి చేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా




విద్యార్థులకు వసతి గృహంను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు పోరాటం జరుగుతుందన్నారు.మండల కేంద్రంలో ఖాళీగా ఉన్న బిసి బాలికల వసతి గృహంనుకళాశాల విద్యార్థుల సౌకర్యార్థం సర్కార్ హస్టల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమ యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందని ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు.సకల జనహితమే ప్రజా పాలన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.కామేపల్లి మండలం పాతలింగాల,పింజరమడుగు గ్రామాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో ఆయన పాల్గొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించి ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు గ్రామస్తుల నుండి ధరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ....ప్రజా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.మహత్తర అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రగతి పథం ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం



అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కిన్నెర నాగయ్య,జి.దేవి, ఏపివో ఏ.శ్రీరాణి,ఇసి వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శులు మోహన్,అనురాధ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 5న కామేపల్లి, కొమ్మినేపల్లిలో ప్రజా పాలన గ్రామ సభలు

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
కామేపల్లి, కొమ్మినేపల్లిలో ఈనెల 5న ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి బుధవారం తెలిపారు.

కామేపల్లి గ్రామ సభను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో, కొమ్మినేపల్లి గ్రామ సభను సంత ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తొలుత స్థానిక రైతు వేదికలలోగ్రామ సభలను నిర్వహించాలని నిర్ణయించిన్నప్పటికి ప్రజలు దరఖాస్తులు సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో సభ ప్రాంగణాలను మార్చడం జరిగిందని తెలిపారు. ఈ మార్పును ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## ఉత్తమ ఏఈఓగా ఎండి ఆస్మా

**కాటారం, జనవరి 3, ప్రభాతవార్త**
ఉత్తమ ఏఈఓగా మహాముత్తారం మండలం బోర్లగూడెం ఏఈఓ ఎండి ఆస్మా ఎంపికైనట్లు తెలిపారు. ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోనల్ ఉత్తమ మహిళ ఉద్యోగులకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాకేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ ఏఈఓగా మహాముత్తారం మండలం బోర్లగూడెంకు చెందిన ఏఈఓ ఎండి ఆస్మాను ఎంపిక చేసి శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానింపజేసినట్లు జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కె.వెంకటస్వామి, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.లక్ష్మణ్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఘనంగా దయానంద్ జన్మదిన వేడుకలు



**పెనుబల్లి, జనవరి 03, ప్రభాతవార్త**
జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మట్టా దయానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు ఆశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామరాజు, చీకటి రామారావు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, బొర్రా కోటేశ్వరరావు, మాధవ్, ఎంపిటిసి వంగా ఝాన్సీ, విఎం. బంజర్ ఉప సర్పంచ్ వంగా కృష్ణకుమారి, పంది వెంకటేశ్వరరావు, గోదా చెన్నారావు, సూర్యదేవర రవికుమార్, గోదా చెన్నారావు, ఎస్‌కె. కరీముల్లా, సూరపురెడ్డి బాపిరెడ్డి, వంగా దామోదర్‌రావు, బయ్యన్నగూడెం ఉప సర్పంచ్ మాధవ్ తదితరులు పాల్గొని మట్టాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## అర్హులైన అందరు దరఖాస్తులు చేసుకోండి



**నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
అర్హులైన ప్రజలు అందరు ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ధరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ బివి రమణ వెల్లడించారు. బుధవారం బోదులబండ, మంగ్రాజుపల్లి, నాచేపల్లి, అనాసాగరం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజల నుంచి విశేషంగా స్పందన లభించింది. ప్రభుత్వ సం క్షేమ పథకాల లబ్ది కోసం ప్రజలకు ధరఖాస్తులను అందచేయడమే కాక వాటిని పూర్తి చేసి అధికారులకు అందచేసేందుకు ప్రభుత్వ సిబ్బంది సహకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ అనురాధబాయి, ఎంపిపి వజ్జ రమ్య, గ్రామ సర్పంచ్‌లు అనగాని అనిత, నెల్లూరి అనురాధ, మందడి రాజేష్, పాపినేని కరుణశ్రీ, ఎంపిటిసి మెంబర్‌లు మేళ్ళచెరువు అరుణ, కట్టెకోల సుధాకర్, ఆర్డై ఆలస్యం మధుసూదనరావు, బోదులబండ పిఏసిఎస్ అధ్యక్షుడు అనంతు కాశయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రజిత, సత్యనారాయణ, నాగమణి, నాగరాజు, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, గ్రామ పెద్దలు వజ్జ శ్రీనివాసరావు, అనగాని నర్సింహరావు, పాపినేని వెంకటనారాయణ, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయిపూలే



**నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
ఆడపిల్లల చదువు కోసం నిరంతరం కృషి చేసిన మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయిపూలే అని బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు ఘనంగా కొనియాడారు. బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రప టంకు బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వ రరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సావిత్రిబా యిపూలే సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటి కోశాధికారి తెల్లగొర్ల చిన్నలింగస్వామి, ప్రతినిధులు మల్లిఖార్జునచారి, ఎస్‌వి రత్నం, సైదులు, మామిడి శ్రీను, పాల్గొన్నారు.

## 11న పైనంపల్లిలో ముగ్గుల పోటీలు

**నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
సంక్రాంతి పర్వదినోత్సవంను పురస్కరించుకుని ఈ నెల 11వ తేదీన ఉదయం 10గంటలకు పైనంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నేలకొండపల్లి భక్తరామదాసు సర్వీస్ సొసైటి అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ప్రధాన కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి బుధవారం నేలకొండపల్లిలో విలేకరులకు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆద్యంతం రామమయం



-కన్నులపండువగా రాపత్తు సేవ

-సేవలో తరించిన ప్రముఖులు





**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా గత నెల డిశంబర్ 23వ తేదీ శనివారం నుండి శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవాలు (రాపత్తు) ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీస్వామి వారు స్వయంగా భక్తుల వద్దకు వచ్చి విశేష సేవలు పొందడం ఈ ఉత్సవం యొక్క విశిష్టత. కాగా బుధవారం శ్రీస్వామి వారి దసరా మండపానికి వేంచేసి భక్తుల సేవలను స్వీకరించారు. ముందుగా శ్రీస్వామి వారిని శ్రీదేవీభూదేవి సమేత రంగనాథుడు రూపంలో అలంకరించి ఆదిశేషుని వాహన పల్లకీలో ఆశీనులను చేశారు. కాగా ఈ సేవ బుధవారం పట్టణ ప్రముఖులు, ప్రముఖ వైద్యులైన డా.ఎస్.ఎల్.కాంతారావు, డా.బీ.సుబ్బరాజు, ఎస్.ఎన్.వీ.రామారావు,డా. పీ.రమేష్, డా.పి.శంకరయ్యల సేవ కావడంతో వారి కుటుంబసభ్యులతో స్వయంగా శ్రీస్వామి వారి పల్లకీను మోస్తూ దేవస్థానం నుండి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఉన్న దసరా మండపానికి తీసుకుని వచ్చారు. శ్రీస్వామి వారిని దసరా మండపంలో ఆశీనులను చేసి దేవస్థాన ముఖ్య అర్చకులు పొడిచేటి రామభద్రాచార్యులు, కోటి విష్ణువర్ధనాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి రాక కొరకు దసరా మండపాన్ని విద్యుత్ కాంతులతో హైమాస్‌లైట్లతో అలంకరించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తజనం శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికి వైద్యులు, ప్రముఖులు ప్రసాద నివేదన చేశారు. ఈ రాపత్తు సేవతో దసరా మండపం ఆవరణం పండుగ వాతావరణం నెలకొంది. ఇటువంటి సువర్ణ అవకాశం కల్పించిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి పట్టణ వైద్యులు, ప్రముఖులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీస్వామి వారి మండపంలో చిన్నారుల కోలాటాలు, నృత్యప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం

- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు... సంక్షేమం విస్తరణ

- ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సీఎండీ బలరాం



**కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:**

తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సీఎండీ బలరాం బుధవారం సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొతనత గనులను ప్రారంభించుకోవడం థర్మల్, సోలార్ విద్యుత్‌ను మరింత విస్తరింపజేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలనినవంటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దిశానిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేయనున్నామని, అదే విధంగా రక్షణ పట్ల మరింత శ్రద్ద వహిస్తూ ఖర్చుకు వెనుకాడకుండా చర్యలు తీసుకోనున్నామని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల అభివృద్ధిని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్రృత పర్చునున్నట్లు చెప్పారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. బుధవారం సింగరేణి భవన్‌లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బలరాంకు అభినందనలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ డైరెక్టర్ (పా) పవిత్రన్‌కుమార్, ఉత్తరప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్, సెంట్రల్ కోల్ ఫీల్డ్ చైర్మన్, కోలిండియా డైరెక్టర్ వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వరరెడినడ, ఈడీ ఆల్విన్, జీఎం కో ఆరినడనేషన్ ఎం.సురేష్, జీఎం సేఫ్టీ గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాజశేఖర్‌రావులు అభినందనలు తెలిపారు.



## భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.1,51,27,386

-వివరాలు వెల్లడించిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలోని హుండీలను బుధవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో తెరిచి దేవస్థాన అధికారుల లెక్కించారు. ఈ సందర్భంగా ఎల్.రమాదేవి మాట్లాడుతూ .. భద్రాద్రి రామయ్య 42 రోజుల హుండీ ఆదాయం రూ.1,51,27,386లు సమకూరిందని, చివరిగా ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని 22.11.2023న లెక్కించడం జరిగిందని వెల్లడించారు. వచ్చిన ఆదాయంలో యూ.ఎస్ డాలర్‌లు 352, మలేసియా -71 రింగ్స్, ఇండోనేషియా -1,10,000 రూపాయి, కతర్ -100 రియబ్, యూఏఈ 125 ధిరమ్స్, ఒమాన్ 200 బైసా, నేపాల్ 10 రూపీస్, యూకే -10 యూరో, థాయిలాండ్ -20 బాట్స్ సమకూరగా, బంగారు 92 గ్రాములు, వెండి మొత్తం 1.5 కేజీల, పాత రూ.2వేల నోట్లు 8 సమకూరినట్లు తెలియజేశారు.

## నెహ్రూ కప్ క్రికెట్ పోటీల్లో పాల్వంచ ఖమ్మం జట్లు గెలుపు

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్ళూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో చేజింగ్ లెవెన్ పాల్వంచ జట్టు, మాస్టర్స్ లెవెన్ ఖమ్మం జట్టు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేశారు. ఈ జట్టులోని రాజు 42 బంతుల్లో 55 పరుగులు, కార్తీక 28 బంతుల్లో 25 పరుగులు చేశారు. 152 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాంటింగ్ ప్రారంభించిన భద్రాచలం క్రికెట్ అసోసియేషన్ (బీసీఏ) జట్టు 19.4 ఓవర్లు ఆడి 125 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. బీసీఏ జట్టులోని లలిత్ సుకుమార్ (లల్లూ) 23 బంతుల్లో 27 పరగులు చేశారు. చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టులోని ప్రవీణ్‌కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వైద్యుడు రమేష్‌చంద్ర, పట్టణ ఎస్సై మధుప్రసాద్‌లు అందజేశారు.

మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్‌లో మాస్టర్స్ లెవెన్ ఖమ్మం జట్టు సన్ స్టార్స్ మణుగూరు లెవెన్ జట్టుపై 79 పరుగుల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మాస్టర్ లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేశారు. ఈ జట్టులోని ఇమ్రాన్ 35 బంతుల్లో 52 పరుగలు, సూర్య 22 బంతుల్లో 31 పరుగులు చేశారు. 165 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన సన్ స్టార్స్ జట్టు కేవలం 85 పరుగులకు ఆలౌట్ అయ్యారు. మాస్టర్స్ లెవెన్ జట్టులోని టీవీఎస్ నారాయణతేజ 2.5 ఓవర్లలో కేవలం 9 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ మ్యాచ్‌గా ఎంపిక చేశారు. ఈ అవార్డును టీఎన్‌జీవో అధ్యక్షుడు డెక్క నరసింహారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకుడు తోటమళ్ళ బాలయోగి, టోర్నమెంట్ గౌరవ సలహాదారుడు ఎస్కే అజీమ్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్కే సలీం, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుమ్ములూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం, బాలమురళీ కృష్ణ, చందు, గోపి, పీ.తిరుమలరావు, సీతారామరాజు, ఎం.డీ.పాషా, సుంకర శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.